అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును. సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955

సంపుటి : 17 సంచిక : 219 | 18-09-2025 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## ప్రజలే రాసుకున్న పోరాట

# చరిత్ర మనది

- దాని స్ఫూర్తి ఆధారంగానే తెలంగాణ పోరాటం
- సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది
- బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి తావులేకుండా పాలన
- విద్యారంగంలో సమూల మార్పులు తీసుకుని వస్తున్నాం
- విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యానికి పెద్దపీట వేస్తున్నాం
- సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్న రైతు సంక్షేమ పథకాలు
- డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు
- పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహణ..ఫలితాల వెల్లడి
- సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం
- కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు
- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాటస్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టాం అని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు.

వివరాలు 2లో..





# తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ

- అదే పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ నియంతృత్వంపై పోరు
- తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఎగరేసిన కెటీఆర్

2లో..

# దేశ చరిత్రలో ఆపరేషన్ పోలో అతి ప్రధాన ఘట్టం



- నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్
- భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ధి చెప్పాం
- తెలంగాణ విమోచన దినోత్సవంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్

నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసింది. ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం. పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకొన్నారు.


వార్త 2లో

# ఓటర్ల జాబితా ప్రక్షాళలను స్వాగతిస్తున్నాం

### చౌరబాటుదారులను కాపాడే యత్నంలో రాహుల్
### మండిపడ్డ కేంద్ర హోంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం 'ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియకు భాజపా మద్దతిస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించారు. చొరబాటుదారుల ఓట్లతో గెలవాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా దిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంలో స్థానిక ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. చొరబాటుదారులను కాపాడేందుకే రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇటీవల 'ఓటర్ అధికార్ యాత్ర' నిర్వహించింది. వారి ఓట్లతో ఎన్నికల్లో గెలవాలని చూస్తోంది. దేశ ఓటర్లను విశ్వసించడం



లేదు. హస్తం పార్టీ అసలు స్వరూపాన్ని గుర్తించే సమయం ఆసన్నమైంది. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం ప్రత్యేక సమగ్ర సవరణకు భాజపా మద్దతిస్తోందని అమిత్ షా పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని అమిత్ షా తెలిపారు. గత 11 ఏళ్లలో 60 కోట్లమంది పేదలకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించినట్లు- చెప్పారు. సర్జికల్ స్ట్రయిక్స్ వైమానిక దాడుల ద్వారా ప్రధాని మోదీ దేశ సరిహద్దుల్లో భద్రతను కాపాడుతున్నారని ప్రశంసించారు. 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పారన్నారు.

## పటేల్ చొరవతో

# హైదరాబాద్‌కు విముక్తి

- పాక్ అణుబెదిరింపులకు లొంగేది లేదు
- ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తా చాటాం
- మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ

నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది

2లో..



2 లో..



# విద్యావిధానంలో సమూల మార్పులు

- పేదరిక నిర్మూల జరిగేలా ఉండాలి
- దేశానికి రోల్‌మోడల్‌గా తీర్చి దిద్దండి
- అధికారులకు సిఎం రేవంత్ సూచన

# దేశ చరిత్రలో ఆపరేషన్ పోలోలో అతి ప్రధాన ఘట్టం

### నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్

### భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది

### ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ధి చెప్పాం

### తెలంగాణ విమోచన దినోత్సవంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్





హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసింది. ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం. పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకొన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధర్మ మార్గంలోనే నడుస్తాం. జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పటేల్ కలలుగన్న దేశాన్ని నిర్మించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటు–న్నారు. ఆర్టికల్ 370ని తొలగించి జమ్మూకశ్మీర్‌ను అభివృద్ధి చేస్తున్నాం. మనలో ఎన్ని విభేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాట. దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలమంతా ఏకతాటిపైకి వస్తాం. ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదు. ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికులు సత్తా చాటారు. ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబ సభ్యులను హతమార్చాం. పహల్గాంలో మతం పేరు అడిగి మరీ చంపిన వారికి బుద్ధి చెప్పాం. ఆపరేషన్ సిందూర్‌లో భారత శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసింది. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చాం. ఆపరేషన్ సింధూర్ ముగియలేదు. ఇప్పుడు చిన్న పాజ్ మాత్రమే. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని రాజ్‌నాథ్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పించారు. పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు భారత్ ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, ఆర్టికల్ 370 తొలగించి జమ్ముకశ్మీర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. మనలో ఎన్ని భేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాటని, దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలంతా ఒక్కతాటికిపైకి వస్తామని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తో భారత్ శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసిందని ప్రశంసించారు. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చామని గర్వాన్ని వ్యక్తం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామని తెలుసుకోవాలని, ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు పల్లెలపై పడి దోచుకున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామాలపై పడి హత్యలు, అత్యాచారాలు చేశారన్నారు. నిజాం నిరంకుశ పాలన తలచుకుంటే ప్రజల రక్తం మరుగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఉర్దూను ప్రజలపై రుద్దేందుకు నిజాం ప్రయత్నించారన్నారు. బలవంతపు మతమార్పిడులు చేశారని.. మతం మారని వారికి ఎక్కువ పన్నులు వేసి ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. ఓటు– బ్యాంకు రాజకీయాలతో రాష్ట్ర పాలకులు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటు–లో రాజ్‌నాథ్ సింగ్ ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు. అంతకుముందు అసెంబ్లీ ముందున్న పటేల్ విగ్రహానికి కేంద్రమంత్రులు నివాళి అర్పించారు.

# తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ

### అదే పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ నియంతృత్వంపై పోరు

### తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఎగరేసిన కెటిఆర్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం అన్నారు. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కొందరు విమోచనం అని, మరికొంత మంది విలీనం అని, ఇంకొంత మంది విద్రోహమని రకరకాలుగా అనవచ్చు గాక, కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది అసువులు భాసారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శం. వారందరికి బీఆర్ఎస్ తరపున, కేసీఆర్, ప్రతి గులాబీ సైనికుడి తరపున వారి అమరత్వానికి శిరసు వంచి వినమ్రంగా నివాళులర్పిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. సాయుధ పోరాటం నుంచి మొదలుపెడితే తొలి దశ తెలంగాణ ఉద్యమమైనా, ఆ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన మలిదశ పోరాటమైనా, ఇవాల్టికి కూడా ఈ నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమైనా.. వీటన్నింటికి బీజం పడ్డది తెలంగాణ సాయుధ పోరాటంతోనే. ఒక షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, ఆరుట్ల కమలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, రావి నారాయణరెడ్డి లాంటి ఎంతో మంది పెద్దలు ఆనాడు పోరాట స్ఫూర్తితో బండెనక బండికట్టి అని అద్భుతమైన కవితలు రాశారు. ఆ పెద్దల స్ఫూర్తితో, మరి భవిష్యత్‌లో కూడా ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్మిస్తూ తెలంగాణలో తిరిగి సంక్షేమ రాజ్యం రావాలని, రైతు రాజ్యం రావాలని, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామ్య వాతావరణం రావాలని ఆశయంతో కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు కెఇఆర్ సురేశ్ రెడ్డి, మధుసూధనాయారి, గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్ తదితర పలువురు నేతలు పాల్గొన్నారు.

# ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది

### దాని స్ఫూర్తి ఆధారంగానే తెలంగాణ పోరాటం

### సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది

### బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి తావులేకుండా పాలన

### విద్యారంగంలో సమూల మార్పులు తీసుకుని వస్తున్నాం

### విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యానికి పెద్దపీట వేస్తున్నాం

### సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్న రైతు సంక్షేమ పథకాలు

### డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు

### పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహణ..ఫలితాల వెల్లడి

### సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం

### కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు

### తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

### అమరుల స్థూపం వద్ద ఘనంగా నివాళి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాటస్ఫూర్తితో నిన్నటి నియంత



పాలనను పక్కనపెట్టాం అని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యతో పాటు– క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం అని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సత్తాచాటారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం తెచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా వారికి మేలు చేస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించాం. సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' వల్ల రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. మా ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తెచ్చి సమర్థంగా అమలు చేస్తున్నాం. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు. దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం. 904 టీఎంసీల సాధనకుట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపిస్తాం. కృష్ణా జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాం. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా వెనకడుగు వేసేది లేదన్నారు. హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. ఈ నగరాన్ని గేట్‌వే ఆఫ్ వరల్డ్‌గా తీర్చిదిద్దుతాం. 2047 నాటికి మన రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలి. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకొస్తున్నాం. కాలుష్యం లేని నగరంగా



మారుస్తున్నాం. మూసీ నది పక్కన జీవించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు కల్పిస్తాం. ఈ పరిధిలో ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పర్యాటకులను ఆకర్షించేలా మూసీ నదిని మారుస్తాం. ఈ ఏడాది డిసెంబర్ 9 లోగా అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. త్వరలోనే మెట్రో విస్తరణ పనులు ప్రారంభిస్తాం. తెలంగాణ అంటేనే పోరాటాలు, త్యాగాలకు వేదిక. యువత పాలిట శాపంగా మారిన డ్రగ్స్ సమస్యను అరికడతాం. మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి. వీటిని అరికట్టడంలో మన పోలీసులు సత్తా చాటారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నాం. డిసెంబర్ 9న రాష్ట్ర ప్రజలకు దీన్ని అందిస్తాం. దేశానికి గొప్ప నగరం నిర్మించాలనే ఉద్దేశంతో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ తెస్తున్నాం. దీంతో రాష్ట్ర ఆదాయం బాగా పెరుగుతుంది. రీజినల్ రింగ్ రోడ్డు కూడా అభివృద్ధి సూచిక కానుంది. 12 రేడియల్ రోడ్లు వేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిది 1948, సెప్టెంబర్ 17... ఈ పోరాటంలో ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛాపతాకను ఎగుర వేసిన రోజు.. ఈ గడ్డపై రాచరికానికి గోరీ కట్టి... ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు సెప్టెంబర్ 17.. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం.. రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వేచ్ఛ మన జీవన విధానం.. ఆ స్వేచ్ఛా సాధనకు ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనది.. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వం సంకెళ్లను బద్ధలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను.. సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి.. అదే విధంగా డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరోమైలు రాయి.. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో మొదలైన స్వరాష్ట్ర ప్రస్థానం తిరిగి మళ్లీ నియంతృత్వ నిర్బంధంలోకి జారి పోయిన తీరు గడచిన పదేళ్లలో మనం చూశాం.. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో నిన్నటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా పాలనను తెచ్చుకున్నాం అని అన్నారు. 77 ఏళ్ల తెలంగాణ ప్రస్థానాన్ని, పోరాట చరిత్రను, ఇక్కడ ఉద్భవించిన ఉద్యమాల సరళిని సంపూర్ణంగా ఆకళింపు చేసుకుని, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని మేం ఈ రోజు



పరిపాలన చేస్తున్నాం.. అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు.. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచననే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం.. తీసుకున్న నిర్ణయాలలో మంచి చెడులను విశ్లేషించే అవకాశం ఇస్తున్నాం.. తప్పులుంటే దిద్దుకుంటు–న్నాం. మంచి చేయడమే బాధ్యతగా భావిస్తున్నాం అని సిఎం రేవంత్ వివరించారు. అలాగే అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ– పడాలన్న తపనతో పని చేస్తున్నాం.. ప్రతి పేదవాడి మొఖంలో ఆనందమే లక్ష్యంగా సంక్షేమ చరిత్రను తిరగ రాస్తున్నాం.. ఏడు దశాబ్ధాలుగా తెలంగాణ ఆశిస్తోన్న స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మా ప్రభుత్వ ప్రథామిక ఎజెండా.. అభివృద్ధిలోనే కాదు... స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం విషయంలో కూడా తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా ఉంటు–ంది.. విద్యనే మన విజయానికి వజ్రాయుధం అని మేం నమ్ముతున్నాం.. గొప్ప విజన్ తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ఆలోచన చేశాం.. భవిష్యత్ లో తెలంగాణ విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ఈ స్కూళ్లు కేంద్రాలుగా మారబోతున్నాయి.. విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు.. భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడిగా మేం భావిస్తున్నామని అన్నారు. విద్యతో పాటు– క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇన్నోవేషన్ కు పెద్దపీట వేస్తున్నాం.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ–, తెలంగాణ రైజింగ్ 2047 రాష్ట్రాన్ని సగర్వంగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంతకుముందు అమరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

----------

# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

### పాక్ అణుబెదరింపులకు లొంగేది లేదు

### ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తా చాటాం

### మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ

భోపాల్,అక్షరకలం ప్రతినిధి

: నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం అని మోదీ అన్నారు. దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. అణు ముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మన బలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు కథనాలు వచ్చాయి. తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడించాడు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోదీ వ్యాఖ్యలు చేశారు. పుట్టిన రోజున మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తోన్న ప్రధాని మోదీ.. స్వస్థ్ నారీ – సశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకాలను తీసుకొచ్చారు.



# విద్యావిధానంలో సమూల మార్పులు

### పేదరిక నిర్మూల జరిగేలా ఉండాలి

### దేశానికి రోల్‌మోడల్‌గా తీర్చి దిద్దండి

### అధికారులకు సిఎం రేవంత్ సూచన

హైదరాబాద్,

విద్యావిధానంలో సమూల మార్పులు, ప్రక్షాలళనకు నిర్ణయం తీసుకున్నామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యా విధానంలో మార్పులతో పాటు పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. అంతేగాకుండా తెలంగాణ విద్యావిధానం దేశానికి రోల్ మోడల్ కావాలని అన్నారు. తెలంగాణ నూతన విద్యా విధానంపై సిఎం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం అని అంతర్జాతీయ స్థాయికి మన విద్యా విధానం సరితూగట్లేదని తెలియజేశారు. ఏటా లక్షా 10 వేల మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు వస్తున్నారని, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లతో 15 శాతం మందికే ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. విద్యాశాఖ కు రూ. 21 వేల కోట్లు– కేటాయిస్తే.. 98 శాతం జీతాలకే పోతోందని, విద్యా విధానంలో మార్పులు తీసుకురావడమే తన ధ్యేయం అని పేర్కొన్నారు. 73 లక్షల మంది యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే తన లక్ష్యం అని దేశ విద్యా విధానాన్ని మార్చేలా తెలంగాణ విద్యా విధానం ఉండాలని అధికారులకు సూచించారు. పాఠశాల విద్యలో లోపాలున్నాయని, విద్యా అంశంలో రాజకీయ ఇబ్బందులు ఎదుర్కోవడానికి సిద్ధం అని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. సమీక్షలో కె. కేశవరావు, ఆకునూరి మురళి తదితరులు పాల్గొన్నారు.



# 140 కోట్ల మందికి ప్రయోజనం కలిగేలా జీఎస్టీ






## జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతికి ఊరట

### ముఖ్యంగా వ్యవసాయరంగంపై భారీ ఓదార్పు

### ఉప్పులు, పప్పులు,సబ్బులవంటి నిత్యావసరాల ధరలు తగ్గుదల

### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

విశాఖపట్నం,

దేశంలోని 140 కోట్ల మందికి వర్తించే విధంగా జీఎస్టీపై పెద్ద నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈనెల 22 నుంచి అమల్లోకి వస్తాయని చెప్పారు. విశాఖపట్నంలోని మధురవాడలో జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. ప్రధానంగా వ్యవసాయరంగానికి ఎంతో మేలు చేకూర నుందని అన్నారు. రైతులకు మేలు చేసే విషయంలో నష్టమైనా ఫర్వాలేదని ప్రధాని మోడీ పట్టుబట్టారని అన్నారు. ఇప్పటికే అనేక రంగాల్లో జీఎస్టీ ప్రయోజనాలు చేకూరాయి. నాలుగు శ్లాబ్‌ల నుంచి రెండు శ్లాబ్‌లకు తగ్గించాం. 12 శాతంలో ఉండే వస్తువులు దాదాపు 99 శాతం 5 శాతం శ్లాబ్ పరిధిలోకి తీసుకొచ్చాం. 28 శాతం శ్లాబ్‌లో ఉండే సిమెంట్ సహా 90 శాతం వస్తువులు 18 శాతం శ్లాబ్ పరిధిలోకి తెచ్చాం. 2017కు ముందు 17 రకాల పన్నులు ఉండేవి.. వాటిపై 8 సెస్సులు కూడా ఉండేవి. ఉదాహరణకు 2017కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేది. అన్నింటినీ కలిపి దేశవ్యాప్తంగా ఒకే పన్ను.. నాలుగు శ్లాబ్‌ల రూపంలో తీసుకొచ్చిందే జీఎస్టీ అని అన్నారు. 2017–18 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ద్వారా రూ.7.19లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. 2024–25 ఆర్థిక సంవత్సరంలో రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం లభించింది. ప్రజలపై భారం తగ్గించేందుకే జీఎస్టీ తీసుకొచ్చాం. పాలు, పెరుగు సహా పలు నిత్యావసరాలను 5 శాతం శ్లాబ్ నుంచి సున్నా శాతానికి తీసుకొచ్చాం. మధ్యతరగతికి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నాం. కారు, ఫ్రిజ్, ఏసీని 28 శాతం నుంచి 18 శాతానికి తీసుకొచ్చాం. ఆత్మనిర్భర్ భారత్‌కు జీఎస్టీ నూతన సంస్కరణలు పెద్ద ఊతం. మహిళల ఆరోగ్యం కోసం శానిటరీ న్యాప్‌కిన్స్‌పై పన్నును సున్నా చేశాం. యూపీఏ ప్రభుత్వంలో 30 శాతం ఉన్న వస్తువులను ఇప్పుడు 5 శాతానికి తెచ్చాం. సరళతరమైన పన్ను విధానాన్ని తీసుకురాలేని వాళ్లు ఇప్పుడు విమర్శలు చేస్తారా? గతంలో 65 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు ఉండేవాళ్లు. ఈ 8 ఏళ్లలో ఆ సంఖ్య 1.51 కోట్లకు చేరిందని నిర్మలా సీతారామన్ వివరించారు. ఇప్పటికే అనేక రంగాల్లో జిఎస్టి ప్రయోజనాలు చేకూరాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. జిఎస్టి స్లాబులను నాలుగు నుంచి రెండుకు తగ్గించామని అన్నారు.అన్నింటినీ కలిపి ఒకే పన్ను, నాలుగు స్లాబ్ లుగా తీసుకొచ్చిందే జిఎస్టి అని తెలియజేశారు. 2017 కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేదని, 2017 కు ముందు 65 లక్షల మంది పన్ను చెల్లించే వారని అన్నారు.




ఈ 8 ఏళ్లలో పన్ను చెల్లింపు దారులు 1.51 కోట్లకు చేరారని, 2018 లో జిఎస్టి ద్వారా రూ. 7.19 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని కొనియాడారు. 2025 లో జిఎస్టి ద్వారా రూ. 22.08 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని, ప్రజలపై భారం తగ్గించేందుకే జిఎస్టి తీసుకొచ్చామని అన్నారు. వెన్న, నెయ్యి, వంటపాత్రలను 12 నుంచి 5 శాతానికి, పప్పులు, చింతపండు, ఉప్పును తెచ్చామని, హెయిర్ ఆయిల్, షాంపును 18 నుంచి 5 శాతానికి తీసుకొచ్చామని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. మధ్యతరగతి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నామని, కారు, ఫ్రిజ్, ఎసిని 28 శాతానికి తీసుకొచ్చామని చెప్పారు. మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్పులు చేశామని, పురుగులమందులు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను దృష్టిలో పెట్టు–కున్నామని అన్నారు. సులభమైన పన్ను విధానం తేలేని వారు ఇప్పుడు మమ్మల్ని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. యూపిఎ హయాంలో 30 శాతం పన్ను ఉన్న వాటిని 5 శాతానికి తెచ్చామని, మహిళల శానిటరీ న్యాప్ కిన్స్ పై పూర్తిగా పన్ను తొలగించామని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నవరాత్రులు ప్రారంభం నుంచే కొత్త జీఎస్టీ విధానం పని చేస్తుంది అని తెలియజేసింది. విస్తృతమైన ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు అమలు చేయడం జరుగుతుంది అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించింది. గబ్బర్ సింగ్ ట్యాక్స్ అని అక్షేపించినా వినియోగదారులకు అంతిమంగా మేలు జరుగుతుంది.. వన్ నేషన్– వన్ ట్యాక్స్ విధానానికి జీఎస్టీ కౌన్సిల్ ఫెడరల్ వ్యవస్థగా మారింది.. న్యూజెన్ ట్యాక్స్ వల్ల రెండ లక్షల కోట్ల వరకు ప్రజల చేతుల్లో నగదు ఉంటుంది.. పప్పులు, ఉప్పులు సహా అన్నీ 5 శాతం పరిధిలోకి వచ్చేశాయ్ అని వెల్లడించింది. స్థూలంగా మధ్య తరగతికి మేలు చేసే విధంగా రూపొందించాం.. పేద, మధ్య తరగతి, రైతులు, దేశానికి ఉపయోగమైన సెక్టార్స్ ను పిల్లర్స్ గా పెట్టు–కుని జీఎస్టీ రూపకల్పన జరిగింది అని కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్ పేర్కొనింది. ఇక, 144 వందే భారత్ రైళ్లు, 60 శాతం కంటే ఎక్కువ హైవేలు, విమానాశ్రయాలు రెట్టింపుతో పాటు–సంక్షేమ పథకాలు, రక్షణ వ్యవస్థ బలోపేతం ఇవన్నీ జీఎస్టీ సొమ్ముతోనే చేశామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. మన డబ్బుని సరిగ్గా వినియోగించే ప్రభుత్వం మనకి కావాలి.. డీబీటీల ద్వారా రూ.3 లక్షల కోట్లు– బోగస్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా ఆదా చేశాం.. జీఎస్టీ 2.0 తీసుకొస్తే ఎనిమిదేళ్లు ప్రజల నుంచి భారీగా పన్నులు వసూలు చేసినట్లు– ఒప్పుకుంటున్నారా అని ప్రతిపక్షాలు మాట్లాడుతుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదేళ్లు జీఎస్టీని తీసుకురాకుండా కాలయాపన చేసిన యూపీఏ ప్రభుత్వానికి జీఎస్టీపై మాట్లాడే అర్హత లేదు అన్నారు. వాళ్ల గురించి మాట్లాడాలంటే బూతులొస్తున్నాయి.. రాజకీయంగా బదులిచ్చేందుకు సమయం ఉంది.. ఫ్రిడ్జ్, వాషింగ్ మెషీన్లపై యూపీఏ ప్రభుత్వంలో 30 శాతం ఉంటే ఇప్పుడు 18 శాతానికి తగ్గిందని నిర్మలా సీతారామన్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# జీఎస్టీ రెండు శ్లాబులకు కుదింపు

## సాహసోపేత నిర్ణయమన్న కేశవ్

విశాఖపట్నం

జీఎస్టీ సంస్కరణల మీద ప్రధాని మోడీ ప్రకటన చేసిన నెల రోజుల వ్యవధిలోనే కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ దాన్ని సుసాధ్యం చేసిందని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. సంస్కరణలను అన్ని పార్టీలు ముక్తకంఠంతో ఆమోదించడం సక్సెస్ కి ఉదాహరణ అన్నారు. రెండు స్లాబ్స్ విధానం అమలు చేయడం ఈజీ వ్యవహారం కాదు.. దాని వెనుక విస్తృతమైన కృషి దాగి ఉందన్నారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ టిపికల్ ఇండియన్ మదర్ అని ప్రసంశించారు. ఎక్కడ ఖర్చు పెట్టాలో.. ఎక్కడ నియంత్రించాలో తెలిసిన సీతారామన్ అద్భుతమైన పద్ధతిని ప్రతిపాదించి అమలు చేస్తున్నారని ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. అయితే, విభిన్నపార్టీలు రాజకీయ వైరుధ్యాలతో పని చేస్తున్నప్పటికీ, జీఎస్టీ సంస్కరణల విషయంలో భిన్నాభిప్రాయాలు లేకుండా వ్యవహరించారు అని పయ్యావుల కేశవ్ చెప్పుకొచ్చారు. ఫైనాన్స్ మంత్రి దగ్గర అందరూ లాబీయింగ్ చేస్తే పేద వాళ్ల కోసం లాబీయింగ్ చేసిన ఆర్థిక మంత్రి నిర్మలమ్మ.. ఎన్నికల ముందు రేట్లు– తగ్గించడం చూస్తాం.. కానీ, దేశం కోసం పని చేస్తున్న ఎన్డీయే ప్రభుత్వం నిత్యం సంస్కరణ విధానంలో పని చేస్తుంది అన్నారు. ఃఌఃఊ లకు క్రెడిట్ గ్యారెంటీస్ సహా కీలక విధానాలు అమలు చేస్తున్నారు అని ఆర్థిక మంత్రి కేశవ్ తెలిపారు.

# 21 పితృ అమావాస్యరోజు సూర్య గ్రహణం

## భారత్‌లో కనిపించదని పండితుల వెల్లడి

యాదగిరిగుట్ట,

ఒక సంవత్సరంలో సూర్యగ్రహణం, చంద్ర గ్రహణం రావడం అనేది సహజం. అయితే ఇప్పటికే రెండు చంద్రగ్రహణాలు ఏర్పడగా, ఒక సూర్యగ్రహణం ఏర్పడింది. అలాగే సెప్టెంబర్ 21న రెడో సూర్యగ్రహణం ఏర్పడనుంది. ఇక గ్రహణం ప్రతి దానిపై ప్రభావం చూపిస్తుంది. అందుకే ఈ సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలంటారు. అయితే ఈ నెల 21న ఏర్పడే సూర్య గ్రహణం 12 రాశుల పై తన ప్రభావం చూపుతుందని అంటున్నారు. జ్యోతిష్యశాస్త్రం ప్రకారం ఈ సంవత్సరం రెండవ, చివరి సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 ఆదివారం రోజున ఏర్పడనుంది. అయితే ఈ గ్రహణం భారతదేశంలో కనిపించదు. కాబట్టి దీని ప్రభావం మన దేశంపై ఉండదు. కానీ ఇది 12 రాశులను మాత్రం తప్పకుండా ప్రభావితం చేస్తుందని చెబుతున్నారు పండితులు. ముఖ్యంగా కొన్ని రాశుల వారికి సూర్యగ్రహం అదృష్టాన్ని తీసుకొస్తుందంట.జ్యోతిష్యశాస్త్రం ప్రకారం ఈ సంవత్సరం రెండవ, చివరి సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 ఆదివారం రోజున ఏర్పడనుంది. మహాలయ అమావాస్య, పితృ అమావాస్య రోజున రెండో సూర్య గ్రహణం ఏర్పడనుంది. ఇది రాత్రి 11గంటలకు ప్రారంభమైన, తెల్ల వారుజామున 3 : 24 గంటలకు ముగుస్తుంది. ఈ సూర్యగ్రహణం కన్యారాశిలో ఏర్పడగా, ఆ సమయంలో శని తిరోగమనంలో ఉంటాడు. దీని వలన మూడు రాశుల వారికి కోట్లలో సంపద రావడం ఖాయం అంటున్నారు పండితులు. సింహరాశి వారికి సూర్యగ్రహణం వలన అదృష్టం కలిసి వస్తుంది. వీరి సంపద రెట్టింపు అయ్యే ఛాన్స్ ఎక్కువగా ఉంది. ఊహించని స్థాయిలో డబ్బులు సంపాదిస్తారు. ఆర్థికంగా కలిసి రావడంతో వీరి ఆనందానికి అవధులు ఉండవు. ఏ పని చేసినా కలిసి వస్తుంది. ఈ రాశి వారికి ఈ సమయంలో పట్టిందల్లా బంగారమే కానున్నది. కుంభ రాశి వారికి చాలా అద్భుతంగా ఉండబోతుంది. ఆర్థికంగా, ఆరోగ్యపరంగా బాగుంటు–ంది. ఉద్యోగంలో ఉన్న వారికి పేరు ప్రఖ్యాతలు లభిస్తాయి. ఇంటా బయట సానుకూల ప్రభావం ఉంటుంది. ఆకస్మిక ధనలాభం కలుగుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగం వస్తుంది. చాలా ఆనందంగా గడుపుతారు. తుల రాశి వారికి సూర్యగ్రహణం ప్రభావంతో చాలా బాగుటుంది.

# పండగ ఏదైనా తీన్మార్ ఉండాల్సిందే

## గణేశ్ ఉత్సవాల్లో డప్పు కళాకారులకు ఆదరణ

హైదరాబాద్,

గ్రామాలు మొదలుకుని పట్టణాల వరకు డప్పు కళాకారులకు ఆదరణ పెరుగుతోంది. దీంతో ఈ వృత్తిలోకి రావాలనుకుంటున్న వారు కులమతాలకు అతీతంగా వచ్చి చేరుతున్నారు. తగిన శిక్షణ తీసుకుంటున్నారు. ఇప్పుడునగరంలో పలుచోట్ల దీనికి శిక్షణ కూడా ఇస్తున్నారు. శుభాశుభ కార్యక్రమాలకు వీరు హాజరవుతున్నారు. దీంతో వీరికి తగిన ఉపాధి దక్కుతోంది. ముఖ్యంగా పడగల్లో వీరికి ఆదరన పెరిగింది. ప్రధానంగా వినాయక నవరాత్రులు మొదలునిమజ్జనం వరకు అందరికీ పండగే. వారు దరువేసి డప్పుపై తీన్మార్ వాయిస్తే.. ఒళ్లు పూనకం వచ్చినట్టు ఊగిపోవాల్సిందే... వారి డప్పు మోగిస్తే... ఎదురుగా ఉన్న ప్రతి మనిషి నాట్యం చేయాల్సిందే.... గ్రామీణ డప్పు కళాకారుల ప్రతిభ ఇప్పుడు పట్టణాలకు వ్యాప్తి చెందింది. దీంతోపాటు ఎక్కడికి వెళ్లినా వారు తమకు ఉపాధి దక్కడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ డప్పు కళాకారులకు వివిధ సందర్భాల్లో పట్టణాలకు వచ్చి తమ సత్తా చాటుతున్నారు. దీంతో వారి ఉపాధికి ఢోకా లేకుండా పోయింది. కార్యక్రమం లేదా పండగ లేదా జాతరేదైనా ఇప్పుడు వారు ముందుంటున్నారు. బోనాల జాతర,వినాయక నిమజ్జనం, దసరా ఉత్సవాలు ఇలా వివిధ రకాల పండుగలకు సంబంధించి గ్రామీణ డప్పు కళాకారులు బాగా ప్రాచుర్యం పొందారు. ఇటీవల వీరంతా గణనాథుల నిమజ్జనంలో భాగంగా జంటనగరాలతో పాటు పట్టణాల్లో సత్తా చాటారు. ఇలా డప్పు కళాకారులు గ్రామాల నుంచి బతుకు దెరువును వెతుక్కుంటూ పట్ణణాలు, నగరాలకు తరలి వచ్చారు. నగరంలోని బ్యాండ్ వాయించే కళాకారులు ఎక్కువ మొత్తంలో పైకాన్ని వసూలు చేయడంతో ఉత్సవ నిర్వాహకుల దృష్టి గ్రామీణ కళాకారులపై పడింది. గ్రామీణ కళాకారులైతే తక్కువకు వస్తారని నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన నిర్వాహకులు గ్రామీణ కళాకారుల వద్దకు వస్తున్నారు. ఇలా గత కొంత కాలంగా నిమజ్జన ఉత్సవాలకు హైదరాబాద్ చుట్టు పక్కల జిల్లాలైన మెదక్, వరంగల్, నల్గొండ, నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి తీన్మార్ వాయించే డప్పుల కళాకారులు వస్తున్నారు. అదే కోవలో ఈ సంవత్సరం కూడా వివిధ జిల్లాల నుంచి బృందాలుగా ఏర్పడి వందలాది మంది వచ్చి సికింద్రాబాద్‌లోని జింఖానా పరేడ్ మైదానం గోడ పక్కన సేద తీరుతూ ఉపాధిని వెతుక్కుంటున్నారు. డప్పులు దరువేసి నాలుగు రూపాయలు సంపాదించవచ్చనే ఆశతో పని కోసం ఎదురు చూస్తున్నారు. అయితే వందల కిలోమీటర్ల దూరం నుంచి వందలాది రూపాయల చార్జీలు పెట్టుకొని కళాకారులు కడుపు చేతబట్టుకొని ఎంతో ఆశతో నగరానికి వచ్చి ఉపాధి పొందుతున్నారు. కళాకారులకు ఒక్కరికి రూ.వేయి నుంచి రూ.1500ల వరకు గిట్టుబాటు అవుతోంది.


అక్షర కలం
తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# అన్నదాతల ప్రయోజనాలతో ఆటలా?

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటి నుంచి పాలకులు తెలంగాణ రైతులను ఒక విధమైన ఆత్మన్యూనతా భావానికి గురిచేశారు- ఈ ప్రాంతం ఎత్తైన భూమి కాబట్టి, నదీ జలాలు ఉపయోగించలేమని. ఈ తప్పుడు నమ్మకంతో రైతులు కొన్ని దశాబ్దాలుగా ప్రకృతి మీద ఆధారపడి వ్యవసాయం చేశారు. బోర్‌వెల్స్ వాడకం పెరిగినా, దానికి తగినట్టు భూగర్భ జలాలు పెరగకపోవడం, వర్షాభావ పరిస్థితులు, అకాల వర్షాలు, కరువు, చీడపీడలు, అన్నిటికన్నా ముఖ్యంగా రాజకీయ నిర్లక్ష్యం- అన్నీ కలిసి తరాల తరబడి వ్యవసాయం వదిలి వలసలు వెళ్లడం లేదా వ్యవసాయాన్ని పూర్తిగా వదిలేయడం అనే దుస్థితికి దారితీసి తెలంగాణ ఒక కరువుపీడిత ప్రాంతంగా ఏర్పడటంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ఏలిన అన్ని రాజకీయ పార్టీలు తమ వంతు పాత్రను పోషించాయి.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతంలో రాజకీయ ప్రయోజనాల కోసం కొన్ని ప్రాజెక్టులు మొదలయ్యాయి. కానీ, పాలకుల ఉదాసీనత వల్ల పూర్తికాలేక నిలిచిపోయాయి. అయితే, 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే అసలైన మార్పు మొదలైంది. ఈ మార్పుకు ప్రతీకగా నిలిచింది కాళేశ్వరం ఎత్తిపోతల పథకం.**

తొలిసారి గోదావరి నదీ జలాలు ఉత్తర తెలంగాణ పొలాల్లోకి, వాగులలోకి, చెరువులలోకి ఎత్తిపోతల ద్వారా చేరాయి. అందుకే కాళేశ్వరం కేవలం నీటిని తెచ్చిన పథకం కాదు. ఇది తెలంగాణలో వ్యవసాయానికి కొత్త ఆశలు, తెలంగాణ రైతులకు, యువతకు కొత్త అవకాశాలు తెచ్చిన యాత్ర. ఇది తెలంగాణ వ్యవసాయ చరిత్రలో ఒక మైలురాయి. కాళేశ్వరం ప్రాజెక్టు ఈ ప్రాంత వ్యవసాయాన్ని పునర్నిర్వచించింది. తద్వారా ఒక కొత్త విప్లవానికి నాంది పలికింది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ప్రస్తుత ఆంధ్ర రాష్ట్రంలో ప్రారంభమైన రాయలసీమ రైతుల ప్రయోజనాలు కాపాడటానికి మొదలుపెట్టి పూర్తిచేసిన ఎత్తిపోతల పథకాలు రెండు. హంద్రీ-నీవా సుజల స్రవంతి (హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్), గాలేరు-నగరి సుజల స్రవంతి. ఇవి రెండు కూడా శ్రీశైలం నుంచి నీళ్లు తీసుకెళ్లే పోతిరెడ్డిపాడు ఆధారిత పథకాలు. ముఖ్యమైన విషయం ఏమిటంటే, ప్రభుత్వాలు మారినా, పార్టీల మధ్య అధికారం మారినా ఈ ప్రాజెక్టులు ఆగలేదు, ఆపబడలేదు.గాలేరు-నగరి సుజల స్రవంతి (జీఎన్‌ఎస్‌ఎస్) ప్రాజెక్టు: ఉమ్మడి ఏపీలో ప్రారంభమైన రెండు సుజల స్రవంతి పథకాల్లో ఇదొకటి. రాయలసీమ ప్రాంతానికి ఈ ప్రాజెక్టు చాలా కీలకం. పోతిరెడ్డిపాడు వద్ద శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ ద్వారా కృష్ణా నది 'మిగులు/ వరద' జలాలను మళ్లించడానికి దీన్ని నిర్మించారు. కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లోని కరువు ప్రాంతాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టు సుమారు 334 కిలోమీటర్ల పొడవైన కాలువలను కలిగి ఉంది. విద్యుత్తు పంపులు సహా లిఫ్ట్ ఇరిగేషన్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలను వాడుకొని అనేక ఎత్తయిన ప్రాంతాలకు ఈ ప్రాజెక్టు నీటిని అందిస్తుంది. మొదటి దశలో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి అధిక సామర్థ్యం గల వర్టికల్ టర్బైన్ పంపుల సాయంతో శ్రీశైలం జలాశయం నుంచి కృష్ణా నీళ్లను తెలుగుగంగ ప్రధాన కాలువ, ఎస్ఆర్బీసీ, జీఎన్‌ఎస్‌ఎస్ వ్యవస్థలకు మళ్లిస్తారు. గండికోట రిజర్వాయర్ లిఫ్ట్ స్టేషన్ ఈ ప్రాజెక్టులో మొదటి లిఫ్ట్ పాయింట్. ఇది జీఎన్‌ఎస్‌ఎస్ ప్రధాన కాలువలోకి నీళ్లను ఎత్తిపోస్తుంది.హంద్రీ-నీవా సుజల స్రవంతి (హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్) వ్యవస్థతో అనుసంధానమై ఉన్న కాలేటివాగు లిఫ్ట్ పాయింట్ ద్వారా.. వెలిగల్లు రిజర్వాయర్‌తోపాటు పలు చెరువులకు నీళ్లు అందుతాయి. వెలిగల్లు రిజర్వాయర్ పంపింగ్ స్టేషన్, శ్రీబాలాజీ రిజర్వాయర్, మల్లెమడుగు రిజర్వాయర్ ఈ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన పలు రిజర్వాయర్లు, పంపింగ్ స్టేషన్లు. ఎస్ఆర్బీసీ లింక్‌లో గోరుకల్లు రిజర్వాయర్ లిఫ్ట్ ఒక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లాగా పని చేస్తుంది. మోటర్ల సాయంతో నీటిని ఎత్తిపోయడం ద్వారా అవుకు, ఇతర చెరువుల కింద వ్యవసాయానికి సాగునీరు అందించేందుకు ఇది తోడ్పడుతుంది. తెలుగుగంగ లింక్‌లో వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఎస్ఆర్-1, ఎస్ఆర్-2, బ్రహ్మసాగర్ వంటి రిజర్వాయర్లకు



నీటిని లిఫ్ట్ చేసే స్టేజింగ్ పాయింట్‌గా పనిచేస్తుంది. బ్రహ్మసాగర్‌కు ఎస్ఆర్-2 నుంచి నీళ్లు వస్తాయి. దీని కాలువ చివరి లిఫ్ట్ పాయింట్. కడప జిల్లాలో వ్యవసాయానికి ఇదే ప్రధాన సాగునీటి వనరు. హంద్రీ-నీవా సుజల స్రవంతి (హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్) ప్రాజెక్టు: శ్రీశైలం జలాశయం నుంచి 'మిగులు/ వరద' జలాలను మళ్లించి రాయలసీమలోని కర్నూల్, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో సాగునీరు అందించడమే లక్ష్యంగా రూపొందించిన రెండవ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఇది. సుమారుగా 565 కిలోమీటర్ల పొడవైన కాలువలు, 12 లిఫ్టులు ఈ ప్రాజెక్టులో భాగంగా నిర్మించారు. 370 మీటర్ల ఎత్తున ఉన్న ప్రాంతాలకు ఈ ప్రాజెక్టు నీళ్లు అందిస్తుంది. 43 పంప్ హౌస్‌లు, 269 పంప్-మోటర్ యూనిట్ల సాయంతో ఈ సుజల స్రవంతి పథకం నడుస్తున్నది. ఈ పథకంలో భాగంగా ఉన్న ముచ్చుమర్రి లిఫ్ట్ 12 పంపుల సాయంతో హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్‌కు, 4 పంపుల ద్వారా కేసీ కెనాల్‌లోకి నీళ్లను ఎత్తిపోస్తుంది. జీడిపల్లి, మద్దికెర, అడవిపల్లి వంటి 8 బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు ఇందులో భాగంగా ఉన్నాయి. అంతేకాదు, కొండప్రాంతాల గుండా 13.05 కిలోమీటర్ల పొడవైన 5 సొరంగాలూ ఉన్నాయి. మొదట దీన్ని 55 క్యూసెక్కుల నీళ్లను తరలించేందుకు గానూ రూపొందించారు. కానీ, ఇప్పుడు 109 క్యూసెక్కుల జలాలను తరలించడానికి వీలుగా 11 మీటర్ల నుంచి దాదాపు 20 మీటర్లకు కాలువను విస్తరిస్తున్నారు.

## భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శత జయంతి వేడుకల లో భాగంగా శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యం వివిధ ఆధ్యాత్మిక, విద్య, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించ బడు చున్నవి.



**సెప్టెంబర్ 17 అక్షర కలం, ప్రతినిధి :**


ఈ సేవాకార్యక్రమాలలో భాగంగా బుధవారం 17/9/25 నాడు ఎం దోమలపల్లి గ్రామములోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థి ,విద్యార్థినులకు సేవా కార్యక్రమములు నిర్వహించబడినవి. పిల్లలందరికి మొదటి తరగతి నుండి ఐదవ తరగతి వరకు చదువుతున్న 30 మంది విద్యార్థులకి పుస్తకాలు పెట్టుకునే మంచి బ్యాగులు ఇవ్వటం జరిగింది. ఈ సందర్భం లో శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్ పి విశ్వేశ్వర్ మాట్లాడుతూ ఇదివరకు పిల్లలకు అవసరమైన నోట్ బుక్లు, పెన్సిల్, పెన్నులు ఇచ్చామని జ్ఞాపకం చేస్తూ పిల్లల మరియు పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీ సురేష్ గారి విన్నపం మేరకు అందరికి మంచి బ్యాగులు ఇస్తున్నామని తెలియ చేశారు. అంతే కాకుండా పాఠశాల లో నెలకు రెండు ఆదివారాల్లో పిల్లలందరికీ ఆటలు, పాటలు మరియు మంచి నడవడి నేర్పించటానికి బాలవికాస్ కార్యక్రమము ద్వారా వస్తామని తెలియ చేశారు. పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దాలని బాలవికాస కార్యక్రమము దేశమంతటా శ్రీ సత్య సాయి సేవా సంస్థలు కృషి చేస్తున్నాయి. దానిలో భాగమే ఈ కార్యక్రమము అని తెలియ చేసారు.

శ్రీ సత్య సాయి సేవా సంస్థల ఉమ్మడినల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ జయప్రకాష్ రెడ్డి అందరికీ స్వాగతం పలుకుతూ పిల్లలందరిని ఆరోగ్యంగా ఉంచి, పరిశుభ్రత పాటించి, తల్లి దండ్రులను , గురువులను పెద్దలను గౌరవించి మంచి నడవడి తో వారిని చూసుకోవాలని తల్లిదండ్రులకు , ఉపాధ్యాయునికి విజ్ఞప్తి చేస్తూ పిల్లలు కూడా తమ ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టి జబ్బులు రాకుండా పరిశుభ్రత పాటించాలని చెప్పారు. ఉపాధ్యాయుడు చెప్పిన విధంగా అందరూ నడుచుకొని మంచి చదువులు చదువుకోవాలని కుటుంబం , సమాజం లో మంచి పేరు తెచ్చుకోవాలని కోరినారు. సమావేశమునకు విచ్చేసిన తల్లి తండ్రులచే మరియు శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్ విశ్వేశ్వర్, సభ్యులు నరసింహ, జగదీష్, తుకారాం ల చే బ్యాగులు మరియు చాక్లెట్లు ఇప్పించడం జరిగింది. తల్లిదండ్రులు చాలా ఆనందం వ్యక్తం చేస్తూ పాఠశాల మరియు విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడాలని కోరి ధన్యవాదాలు తెలిపినారు. సహకరించిన ఉపాధ్యాయుడు సురేష్ ,పిల్లల తల్లి దండ్రులకు కన్వీనర్ గారు ధన్యవాదాలు తెలిపిన్నారు.

## సిఎంఆర్ లక్ష్యాన్ని గడువులోపు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**





**సూర్యాపేట సెప్టెంబర్ 17 అక్షర కలం :**

బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో మిల్లర్లతో, అధికారుతో జిల్లా కలెక్టర్ సి ఎం ఆర్ పై సమావేశం నిర్వహిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సి ఎం ఆర్ గడువు నవంబర్ 12 నాటికి పెంచడం జరిగిందని మిల్లర్లు అందరూ సహకరించి గడువు నాటికి సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలని అలాగే మిల్లులను ఎప్పటికప్పుడు అధికారులు తనిఖీ చేస్తూ సీఎంఆర్ పూర్తి చేసే విధంగా చూడాలని ఆదేశించారు.వచ్చే సీజన్ కు సంబంధించి ప్రతి మిల్లర్ తప్పనిసరిగా బ్యాంకు గ్యారంటీ సమర్పించ వలసి ఒదిగా ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు.ఈ సమావేశ మునకు జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డిఎస్ఓ మోహన్ బాబు, డిఎం రాము , ఏ ఎస్ ఓ శ్రీనివాస రెడ్డి,మిల్లర్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు హాజరైనారు.

## ఏసీబీ వలలో ఎమ్మార్వో, ఆర్ఐ,ధరణి ఆపరేటర్.



**అక్షర కలం/ తల్లాడ:**

ఒక రైతుకి సంబంధించిన 10 కుంటల భూమి రిజిస్ట్రేషన్ చేయడానికి పదివేల రూపాయల లంచం తీసుకుంటు ఉండగా ఖమ్మం ఏసీబీ డిఎస్పి వై రమేష్ తల్లాడ తహసీల్దార్, మరో ఇద్దరినీ దాడి చేసి పట్టుకున్నారు .తల్లాడ తహసిల్దారు వంకాయల సురేష్, ఆర్ ఐ మాలోతు భాస్కర్,ధరణి ఆపరేటర్ రాథోడ్ఏసీబీకి చిక్కారు..

## అంధ విద్యార్థులకు సిఎం చేతుల మీదుగా వాద్యపరికరాలు అందచేత

**హైదరాబాద్**

అంధ విద్యార్థులకు సంగీత వాయిద్య పరికరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌లు పంపిణీ చేసారు. కరీంనగర్ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంధ విద్యార్థులకు సంగీతంలో జిల్లా యంత్రాంగం శిక్షణ అందించింది. ఈ క్రమంలో వీరంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట పాట పాడి వినిపించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాడిన పాటల సీడీని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రిజన్ డ్యూటీమీట్ విజేతలకు సిఎం అభినందనలు

**హైదరాబాద్,**

7వ ఆలిండియా ప్రిజన్ డ్యూటీ మీట్‌లో వివిధ పోటీలలో పతకాలు సాధించిన వారిని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలతో జరిగిన పోటీలలో 133 పతకాల్లో 28 సాధించారు. ఇందులో 21 బంగారు, 4 రజతం, 3 కాంస్యంపతకాలను తెలంగాణ కైవసం చేసుకున్నది. ఈ కార్యక్రమంలో హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, జైళ్ల విభాగం డీజీ సౌమ్య మిశ్రా, ఐజీ మురళి బాబు, వరంగల్ రేంజ్ డీఐజీ సంపత్, ఎస్పీలు శివ కుమార్ గౌడ్, కళాసాగర్, డ్యూటీ- మీట్ పోటీ విజేతలు పాల్గొన్నారు.

## బయ్యారం ఉక్కుపై నిర్ణయం తీసుకోండి

### కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు చేయండి

### కేంద్రమంత్రులను కోరిన మంత్రి తుమ్మల

**న్యూఢిల్లీ**

బయ్యారం ఉక్కును వినియోగించి తెలంగాణకు న్యాయం చేయాలని కేంద్ర ఉక్కు శాఖమంత్రి కుమారస్వామిని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరారు. ఢిల్లీలో తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ఉక్కు శాఖమంత్రి కుమారస్వామితో తుమ్మల మంగళవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా బయ్యారం స్టీల్ ప్లాంట్ గురించి ఈ సమావేశంలో మాట్లాడారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న సమస్య అని పేర్కొన్నారు. అక్కడ ఉన్న మినరల్‌ను ఏ విధంగా ఉపయోగించుకుంటారో కేందప్రభుత్వం పరిశీలించి తెలంగాణకు న్యాయం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. అలాగే, కేంద్రపౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును కూడా మంత్రి తుమ్మల కలిశారు . కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు- చేయాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెంలో కొత్త విమానాశ్రయం ఏర్పాటు- చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారని అన్నారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలకు భూ సేకరణ పూర్తయిందని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్య గా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని తెలిపారు. జాతికి వెలుగులు అందించే సింగరేణి గనులు.. హెవీ వాటర్ ప్లాంట్..ఐటీ-సీ ,బీ. పీ.ఎల్ సంస్థలతో పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అరుదైన ఖనిజ నిక్షేపాలతో అటవీ ప్రాంతంతో ఎకో టూరిజం కు కేరాఫ్ గా నిలిచింది.దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ- కొత్తగూడెం లో ఏర్పాటు- చేశాం.గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల పారిశ్రామికంగా విద్యా పరంగా టూరిజం పరంగా జిల్లా ఎంతో పురోగతి చెందే అవకాశం ఉందని, దేశ విదేశాల నుంచి భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటు-ందని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం లో చొరవ తీసుకోవాలని రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల సవివరంగా తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చేపట్టాల్సిన పనులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. తెలుగు బి÷-డ్డైన రాంమోహన్ నాయుడు చొరవతో కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కల సాకారం కానుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు

## ప్రత్యేక చిత్రాన్ని రూపొందించిన బీహార్ బిజెపి

**పాట్నా,**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 17న తన 75వ పుట్టినరోజు జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ప్రత్యేకంగా సేవా పక్వాడ పేరుతో దేశవ్యాప్తంగా 17వ తేదీ నుంచి అక్టోబర్ 2 వరకూ సేవాకార్యక్రమాలు నిర్వహించనుంది. బిహార్ బీజేపీ యూనిట్ మోదీ పుట్టినరోజును మరింత ప్రత్యేకంగా జరుపుకోనుంది. ప్రధానమంత్రి బాల్యం నేపథ్యంలో రూపొందిన చిత్రాన్ని రాష్ట్రంలోని 243 అసెంబ్లీ నియోజవర్గాల్లో బుధవారంనాడు ప్రదర్శించనుంది. దీనితో పాటు- రెండువారాల సేవాపక్వాడ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాలు, క్లీన్లీనెస్ డ్రైవ్, పీఎం మోదీ సాధించిన విజయాలపై ఎగ్జిబిషన్, చర్చాగోష్టులు నిర్వహించనుంది.

## జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు రూ.8 వేల కోట్ల ప్రయోజనం

### ఏ వస్తువుకు ఎంత పన్ను తగ్గిందన్న అంశాలపై ప్రకటన

### జీఎస్టీ పన్నుల తగ్గింపుపై నెల రోజుల పాటు అవగాహన

**అమరావతి,**

జీఎస్టీ 2.0 సంస్కరణలతో రాష్ట్ర ప్రజలకు రూ.8 వేల కోట్ల మేర ప్రయోజనం ప్రతీ ఏడాది కలుగుతుందని సిఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. పన్నుల తగ్గింపుపై ఈ నెల 19వ తేదీన నోటిఫికేషన్లను జారీ చేసేలా కార్యాచరణ రూపొందించామని తెలిపారు.రెండోరోజు కలెక్టర్ల సదస్సులో ఈ మేరకు వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా జీఎస్టీ తగ్గింపులు, అమలుపై కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. గ్రామస్థాయి వరకూ ఏ వస్తువుకు ఎంత పన్ను తగ్గిందన్న అంశాలను ప్రజలకు తెలిసేలా ఓ ప్రకటన జారీ చేస్తామని వివరించారు. జీవిత భీమా, ఆరోగ్య భీమాపై ఇప్పుడు జీఎస్టీ లేదని స్పష్టం చేశారు. యూనివర్సల్ హెల్త్ కార్డుపై ఏ మేరకు ప్రయోజనం కలుగుతుందో అంచనా వేయాలని సూచించారు. జీఎస్టీ పన్నుల తగ్గింపు ప్రయోజనాలపై నెల రోజుల పాటు- అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. సెప్టెంబరు 22వ తేదీ నుంచి అక్టోబరు 22వ తేదీ వరకూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొనేలా కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు. జిల్లాల నుంచి జీఎస్టీ, పన్ను ఆదాయాలు ఎలా ఉన్నాయన్న విషయంపై కూడా పర్యవేక్షణ చేయాలని సూచించారు. మైనింగ్ ఆదాయంలో ఏ జిల్లాలు వెనుకంజలో ఉన్నాయో అంచనా వేస్తామని చెప్పుకొచ్చారు. జిల్లాల వారీగా మైనింగ్ ఆదాయం పెరగాలని మార్గనిర్దేశర చేశారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



# టీమిండియా జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్

టీమిండియా జెర్సీ కొత్త స్పాన్సర్ పై ఉత్కంఠ వీడింది. భారత క్రికెట్ జట్టు జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్ బీసీసీఐ తో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం 2027 వరకు కొనసాగుతుంది. ఆన్‌లైన్ బెట్టింగ్‌కు సంబంధించిన ప్లాట్‌ఫారమ్‌లపై ఆంక్షల కారణంగా, డ్రీమ్11తో కాంట్రాక్టును బీసీసీఐ మధ్యలోనే రద్దు చేసుకుంది. అనంతరం భారత్ ఎలాంటి స్పాన్సర్ లేకుండానే ఆసియా కప్ ఆడేందుకు వెళ్లడం తెలిసిందే. ఈ క్రమంలో భారత జట్టుకు జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్ డీల్ కుదుర్చుకుంది. కొత్త ఒప్పందం ప్రకారం అపోలో టైర్స్ ఒక్కో మ్యాచ్‌కు బీసీసీఐ క్రికెట్ బోర్డుకు ?4.5 కోట్లు చెల్లిస్తుంది, ఇది డ్రీమ్11 గతంలో అందించిన




?4 కోట్లను మించిపోయింది. గత డీల్ కంటే ఇప్పుడు ఒక్క మ్యాచ్ ద్వారా రూ.50 లక్షలు అధికంగా బీసీసీకి లాభం చేకూరనుంది. భారత్ బిజీగా అంతర్జాతీయ షెడ్యూల్‌ను కలిగి ఉండటంతో, ఈ ఒప్పందం టైర్ల దిగ్గజానికి భారీ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపును ఇస్తుందని భావిస్తున్నారు. ఈ ఒప్పందం భారత క్రికెట్‌లో అత్యంత విలువైన స్పాన్సర్‌షిప్ ఒప్పందాలలో ఒకటిగా పరిగణిస్తారు. సెప్టెంబర్ 16న స్పాన్సర్‌షిప్ బిడ్డింగ్ నిర్వహించారు. ఇక్కడ అపోలో టైర్స్ ఈ ఒప్పందాన్ని పొందడానికి ఇతర పోటీదారులను అధిగమించింది. ఇతర బలమైన పోటీదారులలో కాన్వా, జెకె టైర్ ఉన్నాయి. అయితే బిర్లా ఆప్టస్ పెయింట్స్ ప్రారంభంలో ఆసక్తి చూపించినా, చివరకు అధికారిక బిడ్‌ను దాఖలు చేయలేకపోయింది.డ్రీమ్11 వివాదం తర్వాత,




బీసీసీఐ ఈసారి మరింత జాగ్రత్తగా వ్యవహరించింది. బెట్టింగ్, జూదం, క్రిప్టోకరెన్సీ, ఆన్‌లైన్ గేమింగ్, పొగాకులకు సంబంధించిన కంపెనీలు పాల్గొనడాన్ని బీసీసీఐ నిషేధించింది. అదనంగా, ఇప్పటికే స్పోర్ట్‌వేర్, బ్యాంకింగ్, నాన్-ఆల్కహాలిక్ పానీయాలు, బీమా, అభిమానులు, వినియోగదారుల మన్నికైన వస్తువుల వంటి విభాగాలలో భాగస్వామ్యం కలిగి ఉన్న సంస్థలను ఈ ప్రక్రియ నుండి మినహాయించారు.స్పాన్సర్‌షిప్ బిడ్‌ల కోసం బీసీసీఐ 2 స్పష్టమైన విభాగాలలో ఆంక్షలు విధించింది. ఒకటి నిషేధిత బ్రాండ్ కేటగిరీలు, బ్లాక్ చేసిన బ్రాండ్ కేటగిరీలు.నిషేధిత కేటగిరీలలో ఏ పరిస్థితుల్లోనూ పాల్గొనకూడని కొన్ని పరిశ్రమలు ఉన్నాయి. ఇవి ఆల్కహాల్ ఆధారిత ఉత్పత్తులు, బెట్టింగ్, జూదం సర్వీసెస్, క్రిప్టోకరెన్సీ వెంచర్లు, ఆన్‌లైన్ మనీ గేమింగ్ లేదా ఆన్‌లైన్ గేమింగ్ చట్టం 2025 కింద నిషేధిత కార్యకలాపాలు, పొగాకు ఉత్పత్తులు, ప్రజల నైతికతకు అభ్యంతరకరమైన బ్రాండ్‌లు (అంటే వయోజన కంటెంట్) ఉన్నాయి.. బ్లాక్ చేసిన కేటగిరీలలో భారత క్రికెట్ జట్టు ఇప్పటికే భాగస్వామ్యం కలిగి ఉన్న రంగాలు ఉన్నాయి. అంటే ప్రస్తుత స్పాన్సర్ కాకపోతే ఈ పరిశ్రమల నుండి కొత్త బిడ్డర్‌లను అంగీకరించడం లేదు. ఇందులో అథ్లెజర్, స్పోర్ట్‌వేర్ (అడిడాస్), బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, నాన్-ఆల్కహాలిక్ కోల్డ్ బెవరేజెస్ , ఫ్యాన్లు, మిక్సర్‌ల వంటి గృహోపకరణాలు (ఆటమ్‌బర్గ్ టెక్నాలజీస్), బీమా వంటివి ఉన్నాయి.




# ప్రపంచ నంబర్ వన్ బ్యాటర్‌గా ఎదగనున్న స్మృతి మంధానా

ఐసీసీ మహిళల వన్డే వరల్డ్ కప్ సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నమెంట్‌కు ముందు భారత స్టార్ ఓపెనర్ స్మృతి మంధానా సంచలనం సృష్టించింది. ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో ప్రపంచ నెంబర్ 1 బ్యాట్స్‌మెన్‌గా నిలిచింది. ఈ ర్యాంక్‌లో ఆమె ఇంగ్లాండ్ స్టార్ ప్లేయర్ నాట్ సీవర్‌ను వెనక్కి నెట్టింది. ఇప్పుడు నాట్ సీవర్ రెండో స్థానానికి పడిపోయింది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఈ ర్యాంకింగ్స్‌లో మంధానా తప్ప మరే భారతీయ బ్యాట్స్‌మెన్ టాప్ 10లో లేదు.ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో స్మృతి మంధానా అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో ఆమె 58 పరుగులు చేసింది. ఈ ఇన్నింగ్స్ కారణంగా ఆమెకు 7 రేటింగ్ పాయింట్లు లభించాయి. దీంతో ఆమె నాట్ సీవర్‌ను



అధిగమించి 4 పాయింట్ల ఆధిక్యంతో అగ్రస్థానంలో నిలిచింది.స్మృతి మంధానా ప్రపంచ నెంబర్ 1 బ్యాట్స్‌మెన్‌గా నిలవడం ఇదే మొదటిసారి కాదు. గతంలో 2019లో కూడా ఆమె ఈ ఘనత సాధించింది. ఇప్పుడు మహిళల వన్డే వరల్డ్ కప్‌కు ముందు ఆమె ఈ ర్యాంక్ సాధించడం ఆమె ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతుంది. స్మృతి మంధానా ఆత్మవిశ్వాసంతో ఆడితే, అది మొత్తం జట్టుకు గొప్ప ప్రోత్సాహం ఇస్తుంది.ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో స్మృతి మంధానా మాత్రమే టాప్ 10లో ఉన్నప్పటికీ, ఇతర భారతీయ ఆటగాళ్ల ర్యాంకింగ్స్‌లో కూడా మార్పులు వచ్చాయి. స్మృతి మంధానాతో కలిసి ఓపెనింగ్ చేసే ప్రతీకా రావల్ ర్యాంకింగ్‌లో 4 స్థానాలు ఎగబాకింది. హర్లీన్ డియోల్ ర్యాంకింగ్‌లో 5 స్థానాలు ఎగబాకి ప్రతీకా రావల్ కంటే ఒక స్థానం వెనుక, 43వ స్థానంలో ఉంది. ఐసీసీ మహిళల వన్డే బౌలర్ల ర్యాంకింగ్స్‌లో దీప్తి శర్మ మాత్రమే టాప్ 10లో ఉంది. ఆమె 3 స్థానాలు దిగజారినప్పటికీ, 7వ స్థానంలో కొనసాగుతోంది. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో దీప్తి శర్మ తన నాలుగో స్థానాన్ని నిలబెట్టుకుంది. ఈ ర్యాంకింగ్స్ మహిళల వరల్డ్ కప్‌కు ముందు భారత జట్టుకు మంచి ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయి. ముఖ్యంగా స్మృతి మంధానా నెంబర్ 1 స్థానంలో ఉండటం జట్టుకు చాలా బలం.




# హాంకాంగ్ ను చిత్తు చేసిన లంక

ఆసియాకప్ లో గత ఎడిషన్ రన్నరప్ శ్రీలంక జోరు కొనసాగిస్తోంది. వరుసగా రెండో విజయాన్ని సాధించి, టోర్నీలో సూపర్-4కి మరింత చేరువైంది. సోమవారం దుబాయ్ లో జరిగిన మ్యాచ్ లో హాంకాంగ్ పై 4 వికెట్లతో కాస్త చెమటోడ్చి విజయం సాధించింది. అంతకుముందు టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన హాంకాంగ్ ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 149 పరుగులు చేసింది. మిడిలార్డర్ బ్యాటర్ నిజఖత్ ఖాన్ సూపర్బ్ ఫిఫ్టీ (38 బంతుల్లో 52 నాటౌట్, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో దుష్మంత చమీరకు రెండు వికెట్లు దక్కాయి. ఛేజింగ్ ను లంక.. 18.5 ఓవర్లలో 6 వికెట్లకు 153 పరుగులు చేసి, పూర్తి చేసింది. ఓపెనర్ పతుమ్ నిసాంక అద్భుత అర్ధ సెంచరీ (44 బంతుల్లో 68, 6 ఫోర్లు, 2 సిక్సర్లు) తో సత్తాచాటి, టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో యాసిమ్ ముర్తుజా కు రెండు వికెట్లు దక్కాయి. ఈ ఫలితంతో మూడు మ్యాచ్ ల్లోనూ ఓడిన హాంకాంగ్ టోర్నీ నుంచి ఔట్ అయింది. గ్రూప్-బిలో సూపర్-4కి చేరేందుకు లంక,



ఆఫ్ఘానిస్తాన్, బంగ్లాదేశ్ లకు చాన్స్ ఉంది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన హాంకాంగ్ మంచి బ్యాటింగ్ పనితీరును ప్రదర్శించింది. ముఖ్యంగా ఓపెనర్లు జీషాన్ అలీ (23), అన్షీ రాత్ (48) చక్కని పునాది వేశారు. వీరిద్దరూ తొలి వికెట్ కు 41 పరుగులు జోడించారు. ఆ తర్వాత నిజఖత్ అద్భుతమైన బ్యాటింగ్ చేశాడు. లంక బౌలర్లను సమర్థంగా ఎదుర్కొని, 36 బంతుల్లోనే ఫిఫ్టీ బాదాడు. అన్షీ కూడా వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదడంతో స్కోరు బోర్డు వేగంగానే కదిలింది. అయితే కీలక దశలో లంక బౌలర్లు వికెట్లు తీయడంతో హాంకాంగ్ భారీ స్కోరు చేయలేక పోయింది. పసికూన హాంకాంగ్ పై ఓ మాదిరి ఛేజ్ చేయడానికి లంక తడబడింది. ఆరు వికెట్లను కోల్పోయి, టార్గెట్ ను ఛేదించింది. ఆరంభంలోనే కుశాల్ మెండిస్ (11), కమిల్ మిషారా (19) ఔటైనా, కుశాల్ పెరీరా (20)తో చక్కని భాగస్వామ్యం నెలకొల్పాడు. గ్రౌండ్ కు



నలువైపులా బౌండరీలు బాదుతూ, వేగంగా పరుగులు సాధించాడు. ఈక్రమంలో 35 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకుని, ఔటయ్యాడు. ఈ దశలో వెంటవెంటనే వికెట్లు కోల్పోయినా, దసున్ షణక (6 నాటౌట్), వనిందు హసరంగా (20 నాటౌట్) కలిసి జట్టును విజయతీరాలకు చేర్చారు. వీరిద్దరూ వేగంగా ఆడి ఏడో వికెట్ కు కీలకమైన 26 పరుగులు జోడించి, జట్టును ఒడ్డున పడేశారు. నిసాంకకు ప్లేయర్ ఆఫ్ దమ్యాచ్ అవార్డు దక్కింది. మంగళవారం ఆఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్ జట్ల మధ్య లీగ్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ లో ఆఫ్గాన్ గెలిచినట్లయితే లంకతోపాటు ఆఫ్గాన్ జట్టు కూడా సూపర్-4కి చేరుకుంటుంది. ఒకవేళ బంగ్లా గెలిస్తే, లంక-ఆఫ్గానిస్థాన్ మ్యాచ్ ఫలితం తేలే వరకు ఆగాల్సి ఉంటుంది.



# మోహన్ రెడ్డి సేవలు చిరస్మరణీయం ..ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



వలిగొండ సెప్టెంబర్ 17 అక్షరకలం:

రైతుల సంక్షేమం కోసం దివంగత రిటైర్డ్ ఎస్ఈ గూడూరు మోహన్ రెడ్డి చేసిన సేవలు అభినందనీయమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సంగెం బ్రిడ్జి వద్ద ఎదుళ్లగూడెంలో నిర్మించిన శ్రీ వెంకటేశ్వర ఎత్తిపోతల పథకం వద్ద మోహన్ రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోహన్ రెడ్డి చేపట్టిన ఈ ఎత్తిపోతల పథకం వల్ల సుమారు 600 ఎకరాల రైతులకు లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. పుట్టిన గడ్డపై ప్రేమతో తన ప్రాంతా రైతులు ఇబ్బందులు పడకుండా, ఈ ఎత్తిపోతల ప్రాజెక్టును నిర్మించి రైతులకు సాగునీటి ఎద్దడిని తీర్చారని వారన్నారు. అదేవిధంగా మూసీ సుందరీకరణ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంకణ బద్ధులై ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా బీమా నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు వాటి అనంతరెడ్డి, మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, బద్ధం సంజీవరెడ్డి, కాసుల వెంకన్న, బోళ్ళ శ్రీనివాస్, మోహన్ రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ కార్యాలయం ముందు ఎగరని జాతీయ జెండా:



చిట్యాల : అక్షర కలం, ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రమంతటా ప్రజా తెలంగాణ ప్రజా పాలన ఉత్సవాలు జరుపుకుంటున్నారు. ఇందులో భాగంగా బుధవారం ప్రతి ప్రభుత్వ కార్యాలయాల ముందు జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. అయితే ఆ ఆదేశాలు తమకేమీ వర్తించవు అన్న విధంగా చిట్యాల పట్టణ కేంద్రంలోని ట్రాన్స్కో కార్యాలయ సిబ్బంది వ్యవహరించారు. పట్టణ కేంద్రంలోని ట్రాన్స్కో కార్యాలయం ముందు ఎలాంటి జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించకుండా వదిలేశారు. ప్రభుత్వ కార్యాలయాల ముందు జాతీయ జెండాను ఆవిష్కరించకపోవడం ఏంటని పట్టణ ప్రజలు విస్తు పోతున్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



మంగపేట, సెప్టెంబర్ 17 (అక్షర కలం ) :

మండలంలోని కమలాపురంలో భారతీయ మజ్దూర్ సంఘ్ కార్యాలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. బీఎంఎస్ కార్యాలయం వద్ద భారతీయ మజ్దూర్ సంఘ్ అధ్యక్షుడు బొనగిరి యాదగరి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రామిడి సురేష్ పటేల్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్బంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి రామిడి సురేష్ పటేల్ మాట్లాడుతూ విశ్వ కర్మ వాస్తు శిల్పి, భవన నిర్మాణ శిల్పి అని ఆయన నుండే కార్మిక రంగం వెలువడిందని అన్నారు. దేవతల కాలం నుండే విశ్వ కర్మతో నిర్మించబడిన భవనాలను నిర్మించేందుకు తయారు చేసిన పనిముట్లతోనే నేడు కార్మిక రంఘం అభివృద్ధి చెందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సీనియర్ నాయకులు గోలి వెంకటరామ నర్సయ్య, పర్వత యాదగిరి, సీహెచ్. సుదర్శన్, వేంశెట్టి సుందర్ రావు, గుర్రం శ్రీనివాసరావు, ఎడ్డన్న, మినుగు రాములు తదితరులు పాల్గన్నారు.

# చిట్యాలలో ప్రజాపాలన దినోత్సవం

చిట్యాల అక్షర కలం, ప్రతినిధి

నల్గొండ జిల్లా చిట్యాలలో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవాలను బుధవారం చిట్యాల మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం ముందు తాసిల్దార్ కృష్ణ నాయక్ మున్సిపల్ కార్యాలయం లో కమిషనర్ దండు శ్రీను, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, పోలీస్ స్టేషన్లో ఎస్సై రవికుమార్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ నర్ర వినోద, వివిధ ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో ఆయా సంస్థల బాధ్యులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



వలిగొండ సెప్టెంబర్ 17 అక్షరకలం:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పాలన వివరిస్తూ ప్రజాపాలన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాలతో పాటు వివిధ గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరించి సీట్లు పంపిణీ చేశారు. మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ దశరత జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కార్యాలయ సిబ్బంది, తదితరుల పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ భోధనా పద్ధతులు

జిల్లా కలెక్టర్ కలెక్టర్ తేజస్ నంద్ లాల్



సూర్యాపేట సెప్టెంబర్ 17 అక్షర కలం :

పాఠశాలలో మౌలిక సదుపాయాలు, ఉత్తీర్ణత శాతం పెంచడానికి తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ స్టేట్ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ రాధారెడ్డి తో కలిసి బుధవారం సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 2 వరకు పాఠశాలలో స్వచ్ఛధనం- పచ్చదనం పూర్తి చేసి సూర్యాపేట జిల్లాకు మంచి గుర్తింపు తీసుకొని రావాలని త్రాగునీరు, టాయిలెట్ సమస్య లేకుండా చూడాలని, టాయిలెట్స్ ఎక్కడైనా మరమ్మత్తులు ఉన్నా లేదా కొత్త టాయిలెట్ల కోసం ప్రతిపాదనలు పంపిస్తే నిధులు మంజూరు చేస్తానని అలాగే కరెంటు, ఇంకా ఏమైనా మౌలిక సదుపాయాలు కావాలంటే ప్రతిపాదనలు సమర్పించాలని, ప్రతి పాఠశాలలో 90 శాతం హాజరు నమోదు అయ్యేటట్లు చూడాలని, హాజరు శాతం పెంచడానికి కృషి చేయాలని అన్నారు. టి ఏల్ ఎన్ మేళాలు జిల్లాలో బాగా ఉపయోగపడినవని, సెప్టెంబర్ 21 వరకు పట్టణోత్సవం పూర్తి చేసి నివేదిక అందించాలని, ప్రతి స్కూల్లో విద్యార్థులు ఎంతమంది హాజరవుతున్నారని సమీక్షించారు. రాబోవు దసరా సెలవులలో విద్యార్థులకు హెూంవర్క్ ఇవ్వాలని, 9వ, 10 వ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులు తీసుకోవాలని, ప్రతి విద్యార్థి చదవటం, రాయటం వచ్చి ఉండాలని, మాథ్స్ సబ్జెక్టులో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి చేయించాలని హ్యాండ్ బుక్ ఆఫ్ డిజిటల్ లిటరసీ అమలు చేయాలని, ప్రస్తుతం విద్యార్థులకు డిజిటల్ ఎడ్యుకేషన్ ఎంతో ముఖ్యమైనదని దీనికి అనుకూలంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధన చేయాలని, అన్ని పాఠశాలలో, కేజీబీవీ పాఠశాలలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అందుకుగాను డిఎంహెచ్వో సహకారం తీసుకొని ప్రతి స్కూల్లో ఎనిమియా, సీబీపీ టెస్ట్ లు చేయించాలని కలెక్టర్ సమక్షించారు. ఈ సమావేశంలో డిఇఓ అశోక్, కోఆర్డినేటర్లు శ్రావణ్, రాంబాబు, పూలమ్మ జిల్లాలోని ఎంఈఓ లు తదితరులు పాల్గొన్నారు.

# గుత్త సుఖేందర్ రెడ్డిని సన్మానించిన వాకిటి అనంతరెడ్డి

వలిగొండ సెప్టెంబర్ 17 అక్షరకలం:



తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలో భాగంగా బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజాపాలన వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిలను డిసిసి ఉపాధ్యక్షుడు వాటికి అనంతరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని సన్మానించారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు..

కొల్చారం, సెప్టెంబర్ 17 ( అక్షర కలం ):-

మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారం లో విశ్వకర్మ జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి పూల మాలలు వేశారు. అనంతరం మండల అధ్యక్షులు వడ్ల ప్రభాకర్ చారి, గ్రామ అధ్యక్షులు కమ్మరి దుర్గపతి చారి మాట్లాడుతూ...మనమందరం



శ్రమను గౌరవిస్తూ, పనిని పూజలాగా భావిస్తూ, నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ ముందుకు సాగాలని సంకల్పం చేసుకుందాం. విశ్వకర్మ ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో శ్రేయస్సు, సృజనాత్మకత, సమృద్ధి నిండాలని కోరుకుంటున్నామని చెప్పారు. అలాగే విశ్వకర్మ విగ్రహం ను భాగ్యనగర ట్యాంక్ పై నెలకొల్పాలని తెలిపారు. విశ్వకర్మ జయంతి అంటే కేవలం ఒక కులానికి కాకుండా యావత్ ప్రపంచాన్ని సంబంధించిందని అందరూ జయంతి ఉత్సవాలను జరుపుకోవాలని తెలిపారు, అలాగే జగతికి సృష్టికర్మ అయినటువంటి విశ్వకర్మ జయంతి రోజును సెలవు దినం గా ప్రకటించి ప్రభుత్వమే అధికారికంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలను జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో లో గ్రామ విశ్వకర్మ సభ్యులు కమ్మరి దశరథం చారి, వడ్ల నర్సింలు చారి, వడ్ల కృష్ణమూర్తి చారి, వడ్ల సిద్దయ్య చారి, వడ్ల వీరస్వామి చారి, వడ్ల బ్రహ్మం చారి, కమ్మరి హరీష్ చారి, వడ్ల ఎల్లయ్య చారి, కమ్మరి అశోక్ చారి, కమ్మరి శ్రీహరి చారి, కమ్మరి ఈశ్వర్ చారి, లక్ష్మణ్ చారి పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో అకాల వర్షంతో భారీ నష్టం జరిగింది...

- మెదక్ ఇన్చార్జి జిల్లా మంత్రి వివేక్ వెంకటస్వామి...
- హవేలీఘన్పూర్ మండల్ చెందిన ఇద్దరు వరదల్లో చనిపోయిన వారికి...
- ఒక్కొక్క కుటుంబానికి 5 లక్షల చొప్పున చెక్కులను అందించేందుకు సిద్ధం....



మెదక్, సెప్టెంబర్ 17(అక్షర కలం):-

మెదక్ జిల్లాలో భారీ వర్షాలు, వరదల వల్ల వివిధ శాఖల ద్వారా నష్టాన్ని అంచనా వేసి సిద్ధం చేసినట్లు శాశ్వతంగా చేపట్టే పనులపై రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుంది. మంత్రి మెదక్ జిల్లాలో వరద నష్టం శాశ్వత మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధంప్రస్తుతం తాత్కాలిక మరమ్మతులు చేసి రవాణాలను పునరుద్ధరించడం జరిగింది. తెలంగాణ కార్మిక ఉపాధి శిక్షణ మరియు కర్మాగారాల గనుల మరియు భూగర్భ శాఖ మాత్యులు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు జి వివేక్ వెంకటస్వామి. బుధవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం అనంతరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఇరిగేషన్ ,పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, విద్యుత్, విద్యాశాఖ, మెడికల్ అండ్ హెల్త్, వ్యవసాయం, మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ, మిషన్ భగీరథ, జిల్లా పంచాయతీ, మున్సిపల్ కమిషనర్ వివిధ శాఖల అధికారులతో వరద నష్టం అంచనాలపై సమీక్షించారు. ముందుగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రకృతి విపత్తుల నేపథ్యంలో జిల్లాకు భారీ నష్టం ఏర్పడిందని ప్రభుత్వానికి నివేదికలు అందించడం కోసం శాశ్వత మరమ్మత్తులపై ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పిస్తున్నట్లు తెలిపారు ప్రస్తుతం తాత్కాలిక మరమ్మత్తులు చేసి రవాణాను పునరుద్ధరించడం జరిగిందని, శాశ్వత మరమ్మత్తులపై ప్రభుత్వానికి నివేదించి తద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. దురదృష్టవశాత్తు హవేలి ఘనపూర్ మండలంలో వరదల్లో ఇద్దరు చనిపోయారని ప్రభుత్వం తరపున కుటుంబానికి 5 లక్షల చొప్పున ఇద్దరికీ స్థానిక శాసనసభ్యులు వారిచే చెక్కులు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ద్వారా వరద నష్టం అంచనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు జి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నట్లుగా వివరించారు. వరద నష్టం అంచనాలను ప్రభుత్వం ద్వారా అందించే పరిహారాలపై రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారితో సంప్రదింపులు జరిపి మెదక్ జిల్లాను వరద నష్టాల నుంచి సాధారణ స్థితికి వచ్చే విధంగా చర్యలు చేపడతామన్నారు. తక్షణ సహాయం కింద రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు 10 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని ఈ మొత్తాన్ని తాత్కాలిక మరమతులకు ఉపయోగించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, ఇతర శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం....

- తెలంగాణ లో అందరూ సుఖ సంతోషాలతో ఉండేలా ప్రజా పాలన అందిస్తున్నాం మంత్రి వివేక్ వెంకటస్వామి...

మెదక్, సెప్టెంబర్ 17 (అక్షర కలం):-

బుధవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకలకు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా విచ్చేయగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ నగేష్ , పూలబొకే ను అందించి ఘన స్వాగతం పలికిన అనంతరం పోలీస్ అధికారుల నుండి ముఖ్య అతిథి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి జాతీయ జెండా ను ఆవిష్కరించిన పిమ్మట ముఖ్య అతిథి తో పాటు మెదక్ నియోజకవర్గం శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఇతర జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి అమర వీరుల స్తూపనికి నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి జిల్లా లోని వివిధ శాఖల ద్వారా జరిగిన అభివృద్ధి గురించి సందేశం ద్వారా వివరించారు. తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవము జరుపుకుంటున్న శుభ సందర్భంగా రాచరిక వ్యవస్థ నుండి ప్రజా పాలనా వ్యవస్థ ఆవిర్భావానికి నాంది పలికిన అమరులైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులకు మరియు స్వాతంత్ర్య సమరయోధులు అందరికీ నా జోహార్లు ... అర్పిస్తున్నామన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజు. తెలంగాణ ప్రాంతం భారతీ యూనియన్ చేరి ప్రజా పాలన మొదలై నేటికి 77 సంవత్సరాలు పూర్తి చేసుకొని 78వ సంవత్సరంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా హాజరైన ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులు, పాత్రికేయులు, ఉద్యమకారులకు, కార్మిక, కర్షక, విద్యార్థినీ, విద్యార్థులకు, జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. నేడు ఈ స్వేచ్ఛ, స్వాతంత్యం, ప్రజాస్వామ్యం మన సొంతం కావడానికి ఎంతో మంది ఈ గడ్డ మీద అసమాన త్యాగాలు చేశారు. ఆనాటి త్యాగాల ఫలితమే నేటి తెలంగాణా అభివృద్ధికి నాంది పలికింది. దేశమంతా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య సంబరాల్లో కేరింతలు వేస్తుంటే హైదరాబాద్ సంస్థాన ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యానికై పోరాడుతూనే ఉన్నారన్నారు. నాటి హైదరాబాదు సంస్థానం 16 జిల్లాలతో తెలుగు, మరాఠీ, కన్నడ భాషల మిశ్రమ సంస్కృతులతో కూడిన సంస్థానంగా ఉండేది. హైదరాబాద్ సంస్థానం స్వతంత్రంగా ఉంటుంది అని నైజాం రాజు ప్రకటించి రాచరిక పాలనను కొనసాగించారని వెల్లడించారు .రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో మొదటిసారి అసువులు బాసిన దొడ్డి కొమురయ్య గారి స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమం తీవ్రతరమైనది. ఆనాటి పోరాటంలో తెలంగాణ మహిళలైన చాకలి ఐలమ్మ , మల్లు స్వరాజ్యం , ఆరుట్ల కమలా దేవి కీలక పాత్ర పోషించారు. నల్లగొండ జిల్లా నుంచి బండి యాదగిరి రాసిన "బండెనకబండి కట్టి పదహారు బండ్లు కట్టి.. ఏ బండ్లో పోతావు కొడుకో.. నైజాం సర్కారోడో..." పాట సాయుధ పోరాటాన్ని ఉధృతం చేసి రాచరిక ప్రభుత్వం పై తిరుగుబాటు చేయడానికి ప్రజల్లో చైతన్యం రగిలించింది. ప్రపంచ పోరాటాల చరిత్రలో తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటానికి ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. అప్పటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారు మరియు హెూంమంత్రి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి కృషి వల్ల 17 సెప్టెంబర్ 1948 నాడు హైదరాబాద్ సంస్తనం భారతదేశంలో విలీనం అయిందని పేర్కొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక





# యూఎస్ కాన్సులేట్‌లో సందడి చేసిన ఎన్టీఆర్.. డ్రాగన్ కోసమేనా?

సినీ ప్రేమికుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్న ఎన్టీఆర్–ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో రానున్న సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఇటీవల "వార్ 2ంతో వెండితెరపై సందడి చేసిన ఎన్టీఆర్, ఆ సినిమా ఆశించిన స్థాయిలో ఆడకపోయినప్పటికీ, ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఒక పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమాలో రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే కొంత భాగం షూటింగ్ కర్ణాటకలో జరుపుకున్న ఈ సినిమా, త్వరలో అమెరికాలో కీలక షెడ్యూల్ జరుపుకోనుంది. ఈ విషయాన్ని పరోక్షంగా ప్రకటించారు. హైదరాబాద్‌లోని కాన్సులేట్‌కి ఎన్టీఆర్ ఇటీవల వెళ్లాడు. అమెరికా కాన్సుల్ జనరల్ అధికారిక సోషల్ మీడియా అకౌంట్‌లో ఎన్టీఆర్‌తో దిగిన ఫోటోలను పంచుకున్నారు.





# కణ్మని మనసు నిర్మలం

నాని 'జెంటిల్‌మేన్'తో తెలుగునాట అభినయానికి 'శ్రీకారం' చుట్టిన కన్నడ కస్తూరి ప్రియాంక అరుళ్ మోహన్.. 'సరిపోదా శనివారం'తో టాలీవుడ్‌లో తొలి విజయాన్ని అందుకున్నారు. తమిళనాట అగ్రతారగా కొనసాగుతూ.. తెలుగులో సెలక్టివ్‌గా సినిమాలు చేస్తూ భాషలకు అతీతంగా దూసుకుపోతున్న ఈ అందాల తార పవన్‌కల్యాణ్ 'ఓజీ'లో 'కణ్మని'గా కనిపించనున్నారు. ఈ నెల 25న 'ఓజీ' విడుదల కానుంది. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో విలేకరులతో ముచ్చటించారు ప్రియాంక అరుళ్ మోహన్. 'ఓజీ'తో నాది రెండున్నరేండ్ల ప్రయాణం. పవన్‌సార్‌తో కలిసి నటించడమే గొప్ప అదృష్టమైతే.. 'కణ్మని' లాంటి మంచి పాత్ర దొరకడం మరింత అదృష్టంగా భావిస్తున్నా. ఇప్పటిదాకా నేను చేసిన పాత్రలన్నింటిలో కణ్మని స్పెషల్.



# ఇలాంటి సినిమా మీరెప్పుడు చూసుండరు

సూపర్‌రాజా స్వీయ దర్శకత్వంలో నటించి, నిర్మించిన చిత్రం 'ఇలాంటి సినిమా మీరెప్పుడు చూసుండరు'. ప్రపంచ సినీచరిత్రలో ఒకే షాట్లో సినిమా మొత్తాన్నీ తెరకెక్కించి రికార్డు సృష్టించినట్టు దర్శక, నిర్మాత సూపర్‌రాజా తెలిపారు. ఈ నెల 19న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. మైత్రీవారు ఈ చిత్రాన్ని రిలీజ్ చేయడం ఆనందంగా ఉందని, విభిన్నమైన కథ, కథనాలతో రూపొందిన ఈ చిత్రం తప్పకుండా అందరికీ నచ్చుతుంది సూపర్‌రాజా చెప్పారు. ఈ సినిమాలో భాగం అయినందుకు కథానాయిక చందన పాలంకి ఆనందం వెలిబుచ్చారు. వంశీ గోనె, రమ్యప్రియ ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి సంగీతం: సిద్ధార్థ్ శివదాసని, సబు వర్గీస్, నిర్మాణం: రాజా కృష్ణ ప్రొడక్షన్స్.

# స్లమ్ సెట్‌లో ది ప్యారడైజ్

'దసరా' వంటి మాస్ బ్లాక్‌బస్టర్‌ను అందించిన నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబోలో రూపొందుతున్న 'ది పారడైజ్' చిత్రంపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ హైప్ క్రియేట్ అయింది. ఈ హైదరాబాద్ పీరియాడిక్ మూవీ తాలూకు గ్లింప్స్ ఒక్కసారిగా సినిమాపై అంచనాల్ని పెంచింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతున్నది. ఇందుకోసం భారీ స్లమ్ సెట్‌ను తీర్చిదిద్దారట. దీనికి మధ్యలో ఎత్తైన ఆర్చ్‌తో కూడిన ఓ భవంతి సెట్‌కు కూడా డిజైన్ చేశారని చెబుతున్నారు.



# తల్లిదండ్రుల బాధ్యత గుర్తుచేసే చిత్రం

' ఈ కథకు 'బ్యూటీ' అనేది సరైన టైటిల్. ఎందుకంటే ఈ కథలోనే బ్యూటీ ఉంది. జర్నలిస్ట్ సుబ్రహ్మణ్యం రాసిన కథని దర్శకుడు వర్ధన్ అందంగా మలిచాడు. ఎంటైర్టైన్మెంట్, ఎమోషన్స్ కలగలుపు ఈ సినిమా. సినిమాటిక్ లిబర్టీ అనేది ఏ మాత్రం లేకుండా పూర్తి ఆర్గానిక్‌గా తీసిన సినిమా ఇది.' అని వీకే నరేష్ అన్నారు. అంకిత్ కొయ్య, నీలఖి లీడ్‌రోల్స్ చేసిన యూత్‌ఫుల్ ఎంటైర్టైనర్ 'బ్యూ టీ'. జె.ఎస్.ఎస్.వర్ధన్ దర్శకుడు. విజయ్‌పాల్‌రెడ్డి అడిదల, ఉమేష్ కుమార్ భన్సల్ నిర్మాతలు.





# 'డ్రాగన్'లో అతిథి పాత్రకోసం..?

ఎన్టీఆర్ కథానాయకుడిగా 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న 'డ్రాగన్' చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్నది. తన సినిమాల్లో కథానాయకుల్ని అత్యంత శక్తివంతంగా ఆవిష్కరిస్తూ రోమాంచితమైన ఎలివేషన్స్‌తో ప్రజెంట్ చేస్తుంటారు దర్శకుడు ప్రశాంత్‌నీల్. ఈ సినిమాలో కూడా ఎన్టీఆర్‌ను నెవర్‌సీన్ బిఫోర్ అనుకునేలా చూపించబోతున్నారట. పాన్ ఇండియా స్థాయిలో రూపొందిస్తున్న ఈ సినిమాలో వివిధ భాషల అగ్ర తారలు కీలక పాత్రల్లో నటించనున్నారని వార్తలొస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం 'కాంతార' ఫేమ్ రిషబ్‌శెట్టి కీలకమైన అతిథి పాత్రలో కనిపిస్తారని తెలిసింది. ఇప్పటికే ఆయనతో చర్చలు పూర్తయ్యాయని, 'డ్రాగన్'లో భాగమయ్యేందుకు రిషబ్‌శెట్టి సంతోషంగా అంగీకరించారని సమాచారం. వ్యక్తిగతంగా కూడా ఎన్టీఆర్–రిషబ్‌శెట్టిల మధ్య చక్కటి స్నేహసంబంధాలున్నాయి. ఈ నేపథ్యంలో 'డ్రాగన్'లో రిషబ్‌శెట్టి నటించడం ఖాయమనే వార్తలకు మరింతగా బలం చేకూరుతున్నది.



# పరిపాలన దినోత్సవ సందర్భంగా జండా ఎగరేసిన - గ్రామ కార్యదర్శి రాజేశ్వరి- మాజీ సర్పంచ్ కురసం సత్యనారాయణ..



**అక్షర కలం/ కారేపల్లి:**

కారేపల్లి మండలం ఎర్రబోడు గ్రామపంచాయతీ ప్రాంగణ కార్యాలయంలో ప్రజా పాలన సందర్భంగా బుధవారం జండా ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో. పంచాయతీ సెక్రెటరీ రాజేశ్వరి మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ మాట్లాడుతూ నిజం నిరంకుషానికి తెరదించి నిజాం నవాబుల రజాకార్ల పాలనకు మెడలు వంచి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛను అందించిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ దూర దృష్టి ధైర్యమే తెలంగాణను భరతమాత కలిపిందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గోవిందరావు, సీతమ్మ, యువకులు దమ్మాలపాటి సుధాకర్, పంచాయతీ సిబ్బంది వజ్జా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు,

# జాతీయ జెండాకు వందనం



**మంగపేట, సెప్టెంబర్ 17 ( అక్షర కలం )**

: తెలంగాణా ప్రజా పాలన దినోత్సవ వేడుకలను బుధవారం మంగపేట మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. తెలంగాణా ప్రజా పాలన దినోత్సవంను పురస్కరించుకొని మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గవర్నమెంట్, ప్రైవేట్ స్కూల్స్ వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. యువజన సంఘాలు, మహిళా సంఘాల, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో తెలంగాణా ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్ ఆఫీస్ వద్ద తహసీల్దార్ తోట రవీందర్ , పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై టీ.వీ.ఆర్.సూరి , ఎంపీడీఓ ఆఫీస్ వద్ద ఎంపీడీఓ బి.బద్రు నాయక్, మంగపేట రైతు సేవా సహకార సంఘం వద్ద చైర్మన్ తోట రమేష్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ వద్ద ఎఫ్ఆర్ఓ అశోక్ , మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఎంఈఓ పొదెం మేనక, చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చిన్నపాక యమున తదితరులు జాతీయ జెండాను ఎగురవేశారు. మండల వ్యాప్తంగా జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో డిప్యూటీ తహసీల్దార్ జే.మల్లేశ్వర రావు, మంగపేట రైతు సేవా సహకార సంఘం వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఏసుపాదం, ఎంపీడీఓ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ దేవ నాగేందర్, టైపిస్ట్ భిక్షపతి, పాల్గొన్నరు.

# ప్రజాపాలన విజయోత్సవ సందర్భంగా



**అక్షర కలం/ భద్రాచలం ప్రతి నిధి**

భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయము నందు పతాక ఆవిష్కరణ బుధవారం రోజునజరిగినది ఈ కార్యక్రమంకుసంఘం వెంకట పుల్లయ్య గారుమరియు అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఆఫీసు సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను పంపిణీ చేసిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**చిట్యాల: అక్షర కలం, ప్రతిని**

నల్గొండ జిల్లా చిట్యాల మండలానికి చెందిన పలువురు సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు కు బుధవారం రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆయన నివాసం వద్ద చెక్కులను అందజేశారు. మాధగోని రాములు కి 46,500,, కేస విజయలక్ష్మి కి 24, 000 రూపాయలు, బోయ వెంకన్నకు 9000 రూపాయల చెక్కులను ఆయన అందజేసి మాట్లాడారు. ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందలేని వారు ముఖ్యమంత్రి సహాయనిధి ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఈ సహాయ నిధిని ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాలగోని స్వామి, సోషల్ మీడియా ఇన్చార్జి పట్ల జనార్ధన్, పాకాల దినేష్, కొరపాటి లింగయ్య, మేడబోయిన శ్రీను, ఎలిమినేటి హరిప్రసాద్, ఉయ్యాల నరేష్, రూపని నరసింహ, మందుగుల కుమార్, మర్రి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అమరవీరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

**అక్షర కలం/ భద్రాచలం ప్రతినిధి**

తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ సుజాతనగర్ సిపిఎం ఆఫీసులో పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్ అధ్యక్షతన జరిగింది ఈ యొక్క సభకు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించినటువంటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం తెలంగాణ వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ గెరిల్లా రైతాంగ సాయుధ పోరాటంలో దున్నేవాడికే భూమి కావాలని పొందొమ్మిది నలభై ఆరు నుంచి యాభై ఒక్కటి వరకుజరిగినటువంటి సాయిధ పోరాటంలో ,నాలుగు వేలమంది వీరులు ప్రాణాలర్పించి పది లక్షల ఎకరాల భూమిని పంచారని మూడు వేల గ్రామాలకు విముక్తి చేశారని దున్నేవాడికే భూమి కావాలని భారతదేశ చరిత్రలో ఎజెండాగా భూ సమస్యని కమ్యూనిస్టులే అని తీసుకొచ్చారని ఈ యొక్క పోరాటంలో లక్షలాది మంది పాల్గొన్నారు పదమూడు వేల మంది జైల పాలయ్యారని నాలుగు వేల మంది నిజాం నవాబు నెహ్రూ సైన్యం చేతుల్లో ప్రాణాలు కోల్పోయారని అనేకమంది అమరవీరులు ఫలితమే తెలంగాణ రాష్ట్రంలో విముక్తి కాటానికి ప్రధాన కారణమని దేశానికి స్వాతంత్రం వచ్చిన తెలంగాణ రాష్ట్రం లో ఉందని ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టుల నాయకత్వంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య నాయకత్వంలో భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకి విముక్తికి



ముక్తి కావాలని దున్నేవాడికే భూమి కావాలని పెట్టి పోవాలని విధానం పోవాలని దొరల గడియలను బద్దలు కొట్టి కొట్టిన వీరులు కమ్యూనిస్టులని కమ్యూనిస్టుల త్యాగాలతో తెలంగాణ వెట్టిచాకిరి నుంచి విముక్తి అయిందని నేటి బిజెపి ప్రభుత్వం దేశ స్వతంత్ర పోరాటంలో గాని తెలంగాణ సాయుధ పోరాటంలో గాని ఎలాంటి పాత్ర పోషించిన వ్యక్తులు ఈ రోజున చరిత్ర వక్రీకరిస్తూ చరిత్రకు వక్ర భాష్యం చెబుతున్నారని ముస్లిం రాజు పైన హిందువులు సాధించిన విజయంగా హిందువులు ముస్లింల మధ్య అగ్గి రాజేష్ విధంగా బిజెపి మతోన్మాద విధానాలు ఉన్నాయని ఈ తెలంగాణను విముక్తి చేసినటువంటి నిజమైన వీరులు కమ్యూనిస్టులు అని కామ్రేడ్ పచ్చలపల్లి సుందరయ్య,మల్లుస్వరాజ్యం ,మల్లు వెంకట నరసింహారెడ్డి ,మంచికంటి రామకృష్ణారావు ,కే.ఎల్నరసింహారావు ,చిర్రావూరి లక్ష్మీ నరసయ్య ,పర్సా సత్యనారాయణ ,



శేషగిరిరావు ,కంగాల బుచ్చయ్య అనేకమంది అమరవీరులు ప్రాణ త్యాగాలు చేసి ఈ రోజున తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైనటువంటి వీరులను స్మరించుకుంటూ రానున్న కాలంలో పాలక ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడి ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ఫలితం వచ్చేవరకు పోరాటం చేయటమే వీర తెలంగాణ రైతుంగా సాయుధ పోరాటం అమరవీరులకు ఇచ్చే ఘనమైన నివ్వాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు అనంతరం మండల కేంద్రంలో సెంటర్లో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరం సత్యనారాయణ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ గారు మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాట్రాల తిరుపతిరావు గండమాల భాస్కర్ బచ్చలకూర శ్రీనివాస్ కొండె కృష్ణ సోలం నాగరత్నమ్మ భూక్యా శంకర్ నల్లగొపు పుల్లయ్య గుగులోత్ జగన్ మురిపిటి నాగేష్ లిక్కి నాగరాజు చిమట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రయత్నాలు సఫలమయ్యాయి ..ఐటిడిఎ, పి ఓ, బి.రాహుల్

**అక్షర కలం /భద్రాచలం ప్రతినిది**

హైదరాబాద్ సంస్థానం మహారాష్ట్రలో, కర్ణాటక రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలతో కలిపి ఉండేదని, పొందొమ్మిది నలభై ఏడు ఆగస్టు పదిహేను న భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చింది కానీ, హైదరాబాద్ సంస్థానం తో పాటు కొన్ని సంస్థానాలు దేశంలో విలీనం కాలేదని, ఈ సంస్థానాల విలీనం కోసం అప్పటి హెూం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రయత్నాలు చేసి సఫలమయ్యారని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం నాడు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ ఆవరణలో ఏర్పాటు చేసిన పతాకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఐటిడిఎ యూనిట్ అధికారుల సమక్షంలో పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి పతాక ఆవిష్కరణ గావించి, జాతీయ గీతం మరియు తెలంగాణ గీతం ఆలపించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన అనేది ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రజల అభిప్రాయాలు, ఆకాంక్షలు, సమస్యలను గుర్తించి వాటికి సరైన పరిష్కారం చూపి, సమాజాన్ని



సమానత్వం, న్యాయం అభివృద్ధి దిశగా నడిపించడం ప్రజా పాలన యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. తెలంగాణ ప్రజా పాలన సెప్టెంబర్.పదిఏడు,పొందోమిది నలభై ఎనిమిది లో తెలంగాణ నాటి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో ఐక్యమై డెభై ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకుని,డెభై ఎనిమిదివ సంవత్సరంలోకి అడుగు పెడుతున్నాం కాబట్టి ఈరోజును జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఆయన అన్నారు.పొందొమ్మిది నలభై ఎనిమిది, సెప్టెంబర్.పది ఏడు న భారతదేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు స్వతంత్ర భారత వనిలో అరవై ఏళ్ల స్వీయ అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగ అవతరించిన తెలంగాణలో గిరిజన సంక్షేమం కోసం ఐటీడీఏలు నెలకొల్పడం జరిగిందని ఆయన అన్నారు. ముఖ్యంగా కొండ కోనల్లో నివసించే ఆదివాసి గిరిజనుల కుటుంబాలకు మరియు గిరిజన విద్యార్థిని విద్యార్థులకు, పివిటిజి కుటుంబాలకు, ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందరికీ అందేలా యూనిట్ అధికారులు కృషి చేయాలని, విద్యా ,వైద్యం, మౌలిక వసతులు, గిరిజన రైతులకు వ్యవసాయం కొరకు కరెంటు, బోరు, మోటారు, గిరిజన యువతి యువకులకు వృత్యంతర శిక్షణలు, సబ్సిడీపై ట్రై కార్ రుణాలు, మత్స్యకారులకు సొసైటీ రుణాలు, పోడు భూములకు పట్టాలు, రైతుబంధు రుణాలు, సౌర జల విద్యుత్ కనెక్షన్లు ఇప్పించుట కొరకు జీవనోపాధికి సంబంధించిన ఇతర ఆర్థిక ప్రయోజనాలు అర్హులైన గిరిజనులు అందరికీ అందే విధంగా యూనిట్ అధికారులు సిబ్బంది కృషిచేసి వారి యొక్క మన్ననలు పొందాలని తెలుపుతూ, ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న యూనిట్ అధికారులకు, ఐటీడీఏ సిబ్బందికి, వైద్య శాఖ సిబ్బందికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏవో సున్నం రాంబాబు, ఎస్ ఓ భాస్కరన్, డి ఈ హరీష్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, ఏ టి డి వో అశోక్ కుమార్, మేనేజర్ఆదినారాయణ, డీఎస్ఓ ప్రభాకర్ రావు, ఐటీడీఏ విభాగంలోని పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమసంబంధం కోసమే సుఫారీ పేరుతో జైలుకు...?

## విలేకరుల సమావేశంలో న్యాయం చేయాలని వేడుకున్న మాజీ సర్పంచ్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం:వివాహేతర సంబంధం కోసమే అడ్డు తొలగించుకునేందుకు సుఫారీ సృష్టించి అక్రమ కేసు పెట్టించి జైలుకు పంపారని ముదిగొండ మండలం సువర్ణపురానికి చెందిన తోట మౌనిక ఆరోపించింది. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తోట మౌనిక తన తండ్రితో కలిసి మాట్లాడుతూ.. ముదిగొండ మండలం సువర్ణ పురం గ్రామానికి చెందిన తోట ధర్మారావుతో 15 సంవత్సరముల క్రితం వివాహం జరిగి ఇద్దరు కుమారులని తెలిపింది. మొదటి నుండి తన భర్త అనుమానం వ్యక్తం చేసేవాడని ఎవరితో మాట్లాడిన అక్రమ సంబంధం అంతకట్టేవాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఇంటి చుట్టూ కూడా సీసీ కెమెరాలను ఏర్పాటుచేశాడని పేర్కొంది. అదే గ్రామానికి చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని తనను వేధిస్తున్నాడని తెలిపింది. తనను అడ్డు తొలగించుకునేందుకు వేరే వ్యక్తితో అక్రమ సంబంధం సృష్టించి సుపారి మర్డర్ ప్లాన్ చేసుకొని, ఇటు మా తల్లిగారి ఊరు, అటు అత్తగారు ఊరు కాకుండా ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్లో ఎంక్వైరీ పేరుతో పిలిపించి తనకు




తెలియకుండానే జైలుకు పంపారని ఆరోపించింది. జైలు నుండి వచ్చిన తర్వాత ఇంటికి, తన ఫోనుకు ఉన్న సీసీటీవీ అనుసంధానం వలన వారి అక్రమ సంబంధం బయటపడిందని తెలిపింది. ఇట్టి విషయమై ముదిగొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానని తెలిపింది తనతో వివాహం జరిగి వేరే మహిళలతో అక్రమ సంబంధం, తన పెద్ద కుమారుడిని చూడనీయకుండా వేదనకు గురి చేస్తున్నాడని ఆరోపించింది. తనకు జరిగిన అన్యాయాన్ని పోలీసు అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి న్యాయం చేయాలని వేడుకుంది.

# పూజలు చేస్తున్న విశ్వబ్రాహ్మణులు



**మంగపేట, సెప్టెంబర్ 17 ( అక్షర కలం ) :**

విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని మంగపేట మండల కేంద్రంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో మండలంలోని విశ్వబ్రాహ్మణులు బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణులు పెందోట రాజయ్య, దాసుల కేశవరావు, సత్యనారాయణ, ప్రవీణ్, సతీష్, వెంకటేశ్వర్లు, నరసింహమూర్తి, సందీప్, ఆలయ అర్చకులు మహేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సహాయం

మంగపేట, సెప్టెంబర్ 17 ( అక్షర కలం ) : మంగపేట మండల కేంద్రానికి చెందిన కోడం సోమమ్మ ఇటీవల మృతి చెందగా మృతురాలు కుటుంబాన్ని బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ ( సీతక్క ) , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మృతురాలు కుటుంబానికి రెండు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హిదయతుల్లా ( అబ్బాస్ రైసు షాప్ ), కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చాద మల్లయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, మాజీ జడ్పిటిసి సిద్ధంశెట్టి వైకుంఠం, సీనియర్ నాయకులు తోట తిరుపతి, యూత్ నాయకులు గగ్గూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు



## జిల్లా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్



**నల్లగొండ సెప్టెంబర్ 17 అక్షర కలం :**

అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాసరావు,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, పలువురు జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, జెడ్పీ సిబ్బంది ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## మాతా శిశు మరణాల అరికట్టేందుకు కృషి చేయాలి.

### –జిల్లా సంక్షేమ అధికారి కేవీ కృష్ణవేణీ



**నీలగిరి, సెప్టెంబర్ 17 (అక్షర కలం ):**

జిల్లాలో మాతా శిశు మరణాలను అరికట్టేందుకు ప్రతి అంగన్వాడీ కార్యకర్త కృషీ చేయాలని జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారికేవీ కృష్ణవేణీ అన్నారు. నల్లగొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషన్ బీ – పడాయి బీ కార్యక్రమంపై అంగన్వాడీ టీచర్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో బుధవారం టీఎన్జీఎస్ భవన్లో ముగిసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు తమ సర్వేలో ఉండే మహిళలపై ప్రత్యేక దృషి పెట్టాలన్నారు. తమ సర్వేలో గర్భిణీలను త్వరగా రిజిస్ట్రేషన్ చేసి వారికి పౌష్టికాహారం అందించాలన్నారు. గర్భం దాల్సిన నాటి నుండి ప్రసూతి అయి పిల్లలు స్కూల్కు వెళ్లేంత వరకు వారికి నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. గర్భిణిగా ఉన్నప్పుడు వారి ఆరోగ్యం, పిల్లలు వచ్చాక పిల్లల ఆరోగ్యం వారు వయస్సుకు తగిన బరువు, ఎత్తు పెరుగుతున్నారా లేదా ప్రత్యేకంగా గుర్తించాలన్నారు. చిన్నారులకు ఆహారంతోపాటు విద్యను కూడా అందించాలని సూచించారు. చదువు పట్ల అక్షరాలను గుర్తించేలా ప్రీస్కూల్ కార్యక్రమాలు చేయించాలన్నారు. చిన్నారులకు శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి ప్రీస్కూల్ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహిస్తు వెనకబడిన పిల్లలపై ప్రత్యేకంగా శ్రద్ధ చూపించాలన్నారు. ప్రతి బిడ్డ సమగ్రంగా ఎదగాలంటే టీచర్లుగా మీవంతు కృషి అవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ తూముల నిర్మల సూపర్వైజర్లు పార్వతి, జయమ్మ, మల్లేశ్వరి, లక్ష్మమ్మ, మంజుల, శ్రీలత, పద్మ, సరస్వతి, ప్రణీత, వినోదకుమారి, స్వరూప పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సతీష్ అంగన్వాడీ కేంద్రాల టీచర్లు పాల్గొన్నారు.

## డివిజన్ స్థాయి క్రీడలకు ఎంపికైన ఆక్స్ఫర్డ్ విద్యార్థులు

**చిట్యాల : అక్షర కలం, ప్రతినిధి**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన



డివిజన్ స్థాయి క్రీడల్లో కబడ్డీ, వాలీబాల్ క్రీడలకు చిట్యాల లోని ఆక్స్ఫర్డ్ పాఠశాల చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్ 17 కబడ్డీ క్రీడలో బాలికల విభాగంలో చేకూరి శ్రావ్య, పోలేపల్లి శ్రీవల్లి, నమ్రతలు ఎంపిక కాగా అండర్ 14 కబడ్డీ క్రీడలో బత్తుల నిహారిక, పి ఐశ్వర్య, పోలేపల్లి వర్షితలు ఎంపిక కాగా అండర్ 17 బాలుర విభాగంలో పొట్లపల్లి మణికంఠ, షేక్ రషీద్, అన్వర్లు ఎంపికయ్యారు అలాగే వాలిబాల్లో అండర్ 14 బాలుర విభాగంలో గుండెబోయిన సాయి, ప్రణీత్ మొత్తం 9 మంది విద్యార్థులు డివిజన్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పెద్ది నరేందర్ మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక , శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రీడలు ఆడటం వల్ల ఉన్నత స్థాయికి చేరుకుంటారని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం డివిజన్ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కైకొండాయిగూడెం అభివృద్ధికి శ్రీకారం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : పాలేరు నియోజకవర్గంలోని ఒకటవ డివిజన్ కైకొండాయిగూడెంలో బుధవారం తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా రూ. 1.34 కోట్ల అంచనా వ్యయంతో రైల్వే కాలనీలో , రూ. 1.76 కోట్ల అంచనా వ్యయంతో కేఆర్ఆర్ ఫంక్షన్ హాల్ రోడ్డులో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.3.10 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ రోడ్ల పనులు



త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని మంత్రి పొంగులేటి సంబంధింత కాంట్రాక్టర్లను ఆదేశించారు. "ప్రతి కాలనీ, ప్రతి వీధిలో మౌలిక వసతులు సమకూర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం సీసీ రోడ్ల పనులను వేగంగా పూర్తి చేస్తాం అని మంత్రి తెలిపారు.

# కెజిబివి,ఇంటర్మీడియట్ కళాశాలలో ఫలితాలను పెంచడంపై దృష్టి సారించాలి







### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపారి

**నల్లగొండ సెప్టెంబర్ 17 అక్షర కలం :**

బుధవారం ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కేజీ బి వి లు, ఇంటర్ కళాశాలల్లో ప్రవేశాలు, అప్లిఏషన్, ఫలితాలు, ఫేస్ రికగ్నిషన్ సిస్టం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.గడిచిన 3 సంవత్సరాలలో ప్రవేశాలు తక్కువగా ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ కళాశాలల్లో లెక్చరర్ల కొరతను తీర్చడమే కాకుండా, అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నదని, అందువలన అడ్మిషన్స్ పెరిగే విధంగా ప్రిన్సిపల్స్ ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. అలాగే కొన్ని కళాశాలల్లో ఫలితాలు తక్కువగా ఉన్నాయని ,అలాంటి కళాశాలల్లో ఫలితాలు పెంపొందించడం పై దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని అన్ని ఇంటర్ కళాశాలల్లో నూటికి నూరు శాతం పేస్ రికగ్నిషన్ సిస్టం కవరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.యు డైస్ పూర్తిస్థాయిలో చేయాలని, అన్ని వివరాలు ఎప్పటికప్పుడు నింపాలని అన్నారు. కాగా ప్రభుత్వ సెక్టార్ లో పనిచేసే 97 మోడల్ స్కూల్స్, కేజీబీవీ, ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, మోడల్ స్కూల్ లకు సంబంధించిన ప్రిన్సిపాల్స్ తో ఆమె సమీక్ష నిర్వహించారు. విద్యార్థులను సొంత పిల్లల్లా భావించి విద్యను అందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. అడ్మిషన్స్ తక్కువగా ఉన్నచోట అందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంపొందించే చర్యలు చేపట్టాలని, అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలన్నారు. తాను కేజీబీవీ లు, ఇతర పాఠశాలల సందర్శన సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించడం జరుగుతున్నదని, కొన్ని పాఠశాలల్లో అభ్యసన సామర్థ్యాలు లోపించినట్లు గుర్తించామని, అందువల్ల ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. జిల్లా ఇంటర్మీడియట్ వైద్యాధికారి దశ్రు నాయక్, డీఈవో భిక్షపతి ,ఆర్సిఓ స్వప్న, బలరాం, మాట్లాడారు. కాగా వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపల్స్ ఈ సమీక్షా సమావేశానికి హాజరయ్యారు .

## ప్రజా పాలనలో గ్రామీణ అభివృద్ధికి పెద్దపీట - ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల ,: అక్షర కలం, ప్రతినిధి**

నకిరేకల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు బుధవారం చిట్యాల మండలంలోని సుంకనపల్లి ఏపూర్ చిన్నకాపర్తి గ్రామాలలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన ప్రారంభోత్సవాల కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా పాలనలో భాగంగా గ్రానీ గ్రామీణ అభివృద్ధికి పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ఉన్నటువంటి రోడ్లు త్రాగునీరు పక్క అంగన్వాడి పాఠశాల భవనాల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడం వంటి కార్యక్రమాలపై దృష్టి సారించడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి దోపిడీ వల్లే తెలంగాణ రాష్ట్రం వెనుకబడిందని కానీ ఇప్పుడు అధికారం చేపట్టి రెండేళ్లు కాకముందే అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తున్నామని అన్నారు. దీనికి అన్ని వర్గాల రాష్ట్ర ప్రజల అన్నదండలు ప్రభుత్వానికి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసయ్య, గడకారి సైదులు, ఆవుల సుందర్, తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు.....



**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 17 అక్షర కలం :**

నందికొండ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగార్జునసాగర్ లో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు , పాఠశాలలో ఉదయం ఎనిమిది గంటలకు జాతీయ జెండాను ఎగరవేసి తమ దేశభక్తిని చాటుకున్నారు. నాగార్జునసాగర్ స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీను నాయక్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఎస్సై ముత్తయ్య విద్యార్థులకు చాక్లెట్లు , పెన్నులు , పుస్తకాలు బహుమతులుగా అందించారు. సాగర్ డ్యామ్ ఇరిగేషన్ కార్యాలయంలో డి.యస్.సి నాగేశ్వరరావు ,ఈ.ఈ. సీతారాం జెండా ఎగురవేగా , నందికొండ మున్సిపాలిటీలో కమిషనర్ వేణు జాతీయ జెండాను ఎగరవేశారు.

## నిండు కుండలా నాగార్జున సాగర్ జలాశయం...

నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కు మళ్లీ స్వల్పంగా ప్రారంభమైన వరద ప్రవాహం. బుధవారం నాడు ప్రాజెక్ట్ అధికారులు 16 గేట్లను 5 ఫీట్లు మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు.ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల దాటికి వరద ప్రవాహం .ప్రాజెక్టు ఇన్ ఫ్లో 1,80,443 క్యూసెక్కులు కాగా,ఔట్ ఫ్లో 1,86,384 క్యూసెక్కులుగా ఉంది.నాగార్జునసాగర్ జలాశయానికి వచ్చిన నీటిని వచ్చినట్లుగానే మొత్తం అవుట్ ఫ్లో గా విడుదల చేస్తున్నారు.

నాగార్జునసాగర్ నీటి సమాచారం...

నాగార్జున సాగర్ డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 588.10 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 306 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 33,373 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 9,500 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాలువ ద్వారా 8,454 క్యూసెక్కుల నీటిని,ఎస్.ఎల్.బి.సి ద్వారా 2,400 క్యూసెక్కుల నీటిని, లోలేవల్ కెనాల్ ద్వారా 300 క్యూసెక్కులు నీటినీ , డ్యాం క్రస్ట్ గేట్ల ద్వారా 1,26,416, క్యూసెక్కుల నీటిని ,నాగార్జునసాగర్ జలాశయానికి మొత్తం ఇన్ఫ్లో 1,80,443 క్యూసెక్కులు కాగా ,రిజర్వాయర్ నుండి మొత్తం 1,80,443 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.



## సాగర్ లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు.....



**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 17 అక్షర కలం :**

అన్ని ప్రభుత్వ కార్యాలయాలు , పాఠశాలలో ఉదయం ఎనిమిది గంటలకు జాతీయ జెండాను ఎగరవేసి తమ దేశభక్తిని చాటుకున్నారు. నాగార్జునసాగర్ స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీను నాయక్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఎస్సై ముత్తయ్య విద్యార్థులకు చాక్లెట్లు , పెన్నులు , పుస్తకాలు బహుమతులుగా అందించారు. సాగర్ డ్యామ్ ఇరిగేషన్ కార్యాలయంలో డి.యస్.సి నాగేశ్వరరావు ,ఈ.ఈ. సీతారాం జెండా ఎగురవేగా , నందికొండ మున్సిపాలిటీలో కమిషనర్ వేణు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సాగర్ డ్యాం ఎస్ పి ఎఫ్ ఆర్ ఐ శ్రీనివాస్ , ఎస్ఐ రఘుబాబు , ఇరిగేషన్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు

**చిట్యాల : బీఅక్షర కలం, ప్రతినిధి**

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ విమోచన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల బిజెపి అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ జాతీయ పథకాన్ని ఎగురవేశారు. అనంతరం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 75 వ జన్మదినం సందర్భంగా చిట్యాల పట్టణ కేంద్రం లో కనకదుర్గ సెంటర్ లో రక్తాదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో చిట్యాల , రామన్నపేట నార్కట్ పల్లి మండలాల బీజేపీ



నాయకులు రక్తదానం చేశారు ఈ కార్యక్రమంలో నకిరేకంటి మొగులయ్య, మైల నర్సింహా పాల్వాయి భాస్కర్ రావు, మాస శ్రీనివాస్, కన్నీబోయన మహాలింగం, పీక వెంకన్న శ్రీనివాస్ బండ మధుకర్ కూరెళ్ల శ్రీను పొట్లపల్లి నర్సింహా పల్లె వెంకన్న , బిజెపి కార్యకర్తలు, పాల్గొన్నారు.

### గుండ్రాంపల్లిలో

చిట్యాల మండల పరిధిలో ఉన్న గుండ్రాంపల్లి గ్రామంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం మరియు భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, బీజేపీ కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "మానవ సేవే మాధవ సేవ" అనే నినాదంతో ముందుకు వచ్చిన కార్యకర్తలు స్వయంగా రక్తదానం చేసి ప్రజల్లో సేవా భావాన్ని పెంపొందించారు .బీజేపీ నేతలు మాట్లాడుతూ.. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ప్రధాని మోదీ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేయడం ద్వారా సమాజానికి సేవా భావాన్ని పెంపొందించే విధంగా ఉంటుందన్నారు.. అనంతరం రక్తదాన శిబిరానికి సహకరించిన మిత్ర బ్లడ్ బ్యాంక్ వారికి సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.



# విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని,ప్రత్యేక పూజలు



**నల్లగొండ సెప్టెంబర్ 17 అక్షర కలం :**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...తమ సృజనాత్మక శక్తి తో నూతన ఆవిష్కరణలు చేసేసమాజ నిర్మాణ కర్తలు విశ్వకర్మలు అని మంత్రి కొనియాడారు. విశ్వ కర్మ జన్మదినం సందర్భంగా సమాజ హితం కోరుతూ నిర్వహిస్తున్న యజ్ఞ మహోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. విశ్వ కర్మ కార్పొరేషన్ కోసం క్యాబినేట్ మంత్రిగా తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంచి విద్య తోనే పేదరిక నిర్మూలన జరుగుతుందని ప్రజా ప్రభుత్వం అందుకు కృషి చేస్తోందని అన్నారు.నిరుపేద విశ్వకర్మ కుటుంబాలకు చెందిన మెడిసిన్,ఫార్మా,ఇంజనీరింగ్ చదువుతున్న పేద విద్యార్థులకు బాసటగా ఉంటానని, ఫీజు కట్టలేని స్థితిలో ఉన్న వారికి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తామని భరోసా కల్పించారు. ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని నిజమైన అర్హులను గుర్తించి వారి వివరాలు తనకు అందజేయాలని విశ్వ కర్మ కమిటీ సభ్యులకు మంత్రి సూచించారు.

# ప్రాణ త్యాగాలు అర్పించింది కమ్యూనిస్టులే ... నెల్లికంటి సత్యం



**సెప్టెంబర్ 17 (అక్షర కలం ) ప్రతినిధి :**

సాయుధ పోరాటం వారోత్సవాల ముగింపు సందర్భంగా సిపిఐ జిల్లా కార్యాలయం మగ్దుమ్ భవన్ లో లో జాతీయ జెండాను ఎగరవేసిన %మీాజ% నెల్లి కంటి సత్యం మాట్లాడుతూ.... తెలంగాణ సాయుధ పోరాటంతో 4వేల మంది అమరుల త్యాగాలతో ఎరుపెక్కింది ఈనెల అన్నారు. ఈ పోరాటం ఒక మహోజ్వల చరిత్ర అని సాయుధ పోరాటం లో పాల్గొన్న సమరయోధులకు పింఛన్లను ఇవ్వకుండా నిలిపివేసి సాయిధ పోరాటాన్ని అవమానపరిచిన బిజెపి నేడు విమోచనం పేరుతో సభలు పెట్టడం ఎనుక ఏ కుట్ర దాగిందో ప్రజలకు అర్థమవుతుందన్నారు. భూస్వాములు జాగిర్దారులు దొరలకు వ్యతిరేకంగా సాగిన పోరాటానికి మతం పులిమి హిందూ ముస్లిం మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తున్నారని ఈ పోరాటంలో అసువులు బాసిన షేక్ బందగి, మగ్దూమ్ మోహినుద్దీన్, షోయబులోకాన్ ల త్యాగలకు బిజెపి ఏమి సమాధానాలు చెపుతుందని ప్రశ్నించారు.. సాయిధ పోరాట చరిత్రని పాఠ్యాంశంలో పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా సెప్టెంబర్ 17ను ప్రజాపరిపాలన దినోత్సవం కాకుండా సాయుధ పోరాట దినాన్ని అధికారికంగా నిర్వహించాలని ఈసందర్భంగా కోరారు. సిపిఐ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు మల్లేపల్లి ఆదిరెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ సాయుధ పోరాట రాచరికం భూస్వామి వ్యవస్థ మతోన్మాదంపై ఏకకాలంలో సాగిన ఉమ్మడి సమరమని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి భారతదేశ చరిత్రలో అపురూపమైన స్థానం దక్కిందన్నారు.నాటి నైజాం వ్యతిరేక పోరాటంలో పాత్ర లేని బిజెపి తెలంగాణ విలీన దినోత్సవం పై మాట్లాడే హక్కు లేదన్నారు. ఈ నెల 17న విమోచన దినోత్సవం పేరిట బిజెపి చేపట్టిన కార్యక్రమాలు ప్రజలను మభ్య పెట్టేందుకేనని వాటిని తిప్పి కొట్టాలన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడింగ్ శ్రావణ్ కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి పట్టణ కార్యదర్శి కర్ర సైదిరెడ్డి,సహాయ కార్యదర్శి వి లెనిన్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్,శాంతి సంఘం జిల్లా కార్యదర్శి జిల్లా యాదయ్య,ముండ్ల ముత్యాలు,దోటి పాండరి, కోమటిరెడ్డి ప్రధుమ్మరెడ్డి, యూసుఫ్, వీరయ్య వేంకటయ్య, ఆర్ ఎస్ రాములు, విజయరెడ్డి, మాస్జిద్, కటకల్ల విజయ, దేవేందర్, డి ఎస్ చారి, రామ చారి, కౌంసల్య తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసం లో భాగంగా పిల్లలకు, కిశోర బాలికలకు, మహిళలకు పోషకాహారం పై అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట సెప్టెంబర్ 17 (అక్షరకలం ):**

మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం పోస్టర్ ని కలెక్టర్ ఛాంబర్ లో బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 సెప్టెంబర్ 2025 నుండి 16 అక్టోబర్ 2025 వరకు పోషణ మాసం కార్యక్రమాలను అంగన్వాడి స్థాయి నుండి ప్రాజెక్టు స్థాయి వరకు ప్రణాళిక ప్రకారం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి ని ఆదేశించారు. నెలరోజుల వ్యవధిలో ఒక్కోరోజు ఒక్కో కార్య క్రమం నిర్వహించాలని పిల్లలు పోష కాహారం తీసుకునేలా ప్రేరేపించడం, వారి పెరు గుదల పర్యవేక్షణ, పోషణలోపం నివారణ, మహిళల ఆరోగ్యం, బాలలకు పోషణతో పాటు చదువు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. పిల్లల ఎత్తు, బరువులను కొలవడం, తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం, పిల్లలకు, గర్భిణులకు టీకాలు వేయిం చడం, వివరాలను పోషణ ట్రాకర్లో నమోదు చేయడం, కిశోర బాలికలకు అవగాహన కార్యక్ర మాలు వంటివి నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి పాటు డి ఏం హెచ్ ఓ డాక్టర్ చంద్రశేఖర్, డి ఈ ఓ ఆశోక్, మహిళా శిశు అధికారులు పాల్గొన్నారు.



# పోరాట వారసత్వాన్ని కొనసాగిద్దాం

## తెలంగాసాయుధపోరాట వార్షికోత్సవ సభలో బాగం ఖమ్మంలో కదం తొక్కిన సి.పి.ఐ శ్రేణులు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**






ఖమ్మం: కమ్యూనిస్టుల త్యాగాలతోనే భారతదేశంలో తెలంగాణా విలీనమైందని ఇందులో మరో అభిప్రాయానికి తావులేదని సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు స్పష్టం చేశారు. తెలంగాణ పోరాట చరిత్రను, కమ్యూనిస్టుల త్యాగాలను వక్రీకరిస్తే జాతి క్షమించదని ఆయన హెచ్చరించారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ ముగింపుసభ బుధవారం ఖమ్మం లోని జెడ్పీ మీటింగ్ హాల్లో జరిగింది. అంతకు ముందు సి.పి.ఐ శ్రేణులు కదంతొక్కాయి. పాత బస్టాండ్ సెంటర్ నుంచి జెడ్పీ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. జనసేవాదళ్ కార్యకర్తలు నిర్వహించిన కవాత్ పట్టణ, నగర ప్రజలను ఆకట్టుకుంది. వైరా రోడ్ అరుణావర్ణం పులుముకుంది. జెడ్పీమీటింగ్హాల్లో జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణా సాయుధపోరాటం నాటి సామాజిక, ఆర్థిక పరిస్థితుల పట్ల అవగాహన లేని వారు ఇది మతపరమైన పోరాటంగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ ముస్లిం అయినప్పటికీ ఆయన కింద ఉన్న జమిందార్లు, జాగిరుదారుల, పటేల్లు, పట్వారీలు 95 శాతం హిందువులేనని ఆయన తెలిపారు. వీరి చేతుల్లోనే ఎక్కువ భూమి ఉండేదని, గ్రామీణ ప్రాంతాలలో వీరి అరచాకాలు ఎక్కువగా ఉండి ప్రజల మాన ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ ఉండేదికాదన్నారు. దీనికి తోడు భాషాపరమైన ఇబ్బంది కూడా ఒక కారణమైందని హేమంతరావు తెలిపారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నిజాం రాజు స్వతంత్ర రాజుగా ప్రకటించుకున్నారని ఆ సమయంలో 1947 సెప్టెంబర్ 11న ఆంధ్ర మహాసభ సి.పి.ఐ ఎ.ఐ.టి.యు.సి పక్షాన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మఖ్దూమొహినుద్దీన్లు సాయుధపోరాటానికి పిలుపు నిచ్చారన్నారు. సామాన్యులు సాయుధలై పోరాడారని కర్ర, వడిసెల, గొడ్డలి ఆయుధాలుగా చేబూని ప్రజలు పోరాడారాని ఆ పోరాట ఫలితంగా నైజాం గద్దెదిగక తప్పదన్నారు. అప్పటి కేంద్రప్రభుత్వం కుట్రపూరితంగా చాటుమాటు వ్యవహారాలతో మిర్ ఉస్మాన్ అలీ ఖాన్తో రహస్య ఒప్పంద కుదుర్చుకుందన్నారు. తెలంగాణ కమ్యూనిస్టులపరం అవుతుందని దేశంలో పలు చోట్ల ఉద్యమాలకు ప్రేరణగా నిలుస్తుందని భావించి యూనియన్ సైన్యాలను తెలంగాణకు పంపించారని హేమంతరావు ఆరోపించారు. యూనియన్ సైన్యాలు ప్రవేశించి నిజాంకు వ్యతిరేకంగా పోరాడలేదని, కమ్యూనిస్టు యోధులను యూనియన్ సైన్యాలు హతమర్చాయని హేమంతరావు తెలిపారు. నిజాం రాజును రాజ్ ప్రముఖ్ గా గుర్తించి రాజభరణం ఇచ్చిన పటేల్ పరమ కిరాతకుడు ఖాసీం రజ్విన్ సైతం సురక్షితంగా బయటకు పంపించిన ఘటనలను మరిచి చరిత్రను వక్రీకరిస్తున్నారని తెలిపారు. సాయుధ తెలంగాణ పోరాటం లేకుంటే తెలంగాణ దేశం మధ్యలో మరో కాశ్మీర్లో రగులుతుండేదన్నారు. సాయుధ పోరాటం ద్వారా లబ్ది పొందేందుకు ఒకరు విమోచన అంటే మరొకరు సమైఖ్యతా దినోత్సవంమని, మరొకరు ప్రజా పాలన దినోత్సవమని చరిత్రను వక్రీకరించి లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.

# పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజాపాలన... డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

## అర్హులందరికీ అభయహస్తం గ్యారెంటీ పథకాలు అమలు

## అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యాలయాల నిర్మాణం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**





పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో బుధవారం ఉదయం నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేసి ప్రజలను ఉద్దేశించి తన సందేశాన్ని తెలియజేసారు. రైతాంగం, కూలీలు భూమి కొరకు, భుక్తి కొరకు భూ పోరాటాలు చేసి, నిజాంప్రభుత్వ సాయుధ రజాకార్లను ఎదురించారని, నిజాం సంస్థానాన్ని సమాఖ్య భారతదేశం ప్రజా పాలనలో భాగంగా చేయుటకు ఎన్నో పోరాటాలు జరిగాయనీ, ఖమ్మం జిల్లాకు కూడా ఇట్టి పోరాటాలలో ప్రముఖమైన పాత్ర ఉందని తెలిపారు. ఆనాడు స్వామి రామానంద తీర్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సర్దార్ జమలాపురం కేశవ రావు మహనీయులు, కొమరం భీమ్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ లాంటి అనేక మంది పోరాటంలో భాగస్వామ్యం అయ్యారని, రజాకార్లకు వ్యతిరేకంగా వీరొచితంగా పెద్ద ఎత్తున పోరాటం చేసి ఈ ప్రాంతాన్ని ప్రజాస్వామ్య పాలనలో భాగస్వామ్యం చేశారని, ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు.మాహాకవి దాశరథి ఖమ్మం జిల్లా నుంచి ప్రయాణం సాగించారని, ఆనాడు సంఘాల ఏర్పాటులో, గ్రంథాలయ ఉద్యమాలలో, రజాకార్లకు వ్యతిరేకంగా, వీరొచితంగా జరిగిన పోరాటంలో ఖమ్మంకు ప్రముఖ పాత్ర ఉందని, బొమ్మ కంటి సత్యనారాయణ రావు, రామ్ చందర్ రావు, శీలం సిద్ధారెడ్డి, నల్లమల్ల గిరిప్రసాద్, మహ్మద్ రజబ్ అలీ, వెంగళరావు లాంటి అనేక ప్రముఖులు మన జిల్లా నుంచి ప్రముఖ పాత్ర పోషించారని, ఖమ్మం ప్రాంతం నుండి ఇమ్రోజ్ ఉర్దూ పత్రికా ఎడిటర్ అయిన షోయబ్ ఉల్లా ఖాన్ నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా కలమెత్తి రజాకార్ల చేతిలో మరణించారని అన్నారు.ఎస్సీ, ఎస్టి, బీసి, మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా 128 రెసిడెన్షియల్ పాఠశాలలో 20 వేల 502 మంది విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన భోజనం వసతి కల్పిస్తున్నామని అన్నారు. జిల్లాలో 5 అసెంబ్లీ నియోజకవర్గాలలో 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో, ఇంగ్లీష్ మీడియం బోధనతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టామని అన్నారు.

# ఆరోగ్య మహిళ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట సెప్టెంబర్ 17 (అక్షర కలం ):**

స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ (ఆరోగ్య మహిళ, శక్తివంతమైన కుటుంబం) కార్యక్రమాన్ని కోదాడ ప్రభుత్వ హాస్పిటల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అన్ని ఆరోగ్య కేంద్రాల యందు ప్రత్యేక మహిళా ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి,ప్రత్యేక వైద్య నిపుణులచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడతాయని అన్నారు. వైద్యశిబిరాల్లో నేత్ర, దంత, చర్మ, చెవి, ముక్కు,గొంతు, ప్రసూతి, దెర్మటాలజీ, సైక్రియాట్రిస్ట్ వైద్య నిపుణులు పాల్గొని సేవలందిస్తారని బీపీ, షుగర్, క్యాన్సర్, టీబీ, హిమోగ్లోబిన్, నేత్ర, గర్భిణులు, బాలింతలకు వైద్య పరీక్షలు చేస్తారని తెలిపారు. అవసరమైన మందులను అక్కడికక్కడే అందజేస్తారని రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తారని అలాగే మహిళలకు రక్త హీనతకు గురి కాకుండా ఉండేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తారని అలాగే అవసరమైన మందులను కూడా వైద్యశిబిరంలో పంపిణీ చేస్తారని ఇట్టి అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్, డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు, ఏరియా హాస్పిటల్ సూపరిటీడెంట్ దశరద,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ జయమనోహరి,జనరల్ మెడిసిన్ డాక్టర్ మాధవ్ కుమార్,ఇమ్యూనైజేషన్ డాక్టర్ లక్ష్మణ్, ఈ ఎన్ టి డాక్టర్లు నరసింహ, రాజేష్,అప్తమాలజీ డాక్టర్ నాగమణి, సైకియాట్రిక్ డాక్టర్ స్రవంతి, జనరల్ సర్జెన్ డాక్టర్ వైష్ణవి, పల్మనాలజిస్ట్ డాక్టర్ వెంకట పాపిరెడ్డి, ఆయుష్ డాక్టర్ ఫారహిన్, కిశోర బాలికల డాక్టర్ శైలజ, ఓ బి జి డిపార్ట్మెంట్ డాక్టర్ పద్మావతి,ఆరోగ్య మిత్ర తిరపతమ్మ,అధికారులు సిబ్బంది హాజరైనారు.



# పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ,సెప్టెంబర్ 17 (అక్షర కలం):**

బుధవారం ఆమె నల్గొండ మండలం, దోమలపల్లి లో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తనిఖీ చేశారు. కాగా దోమలపల్లికి 70 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు కాగా, 56 ఇండ్లు వివిధ దశలలో ఉన్నాయని గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గిరిధర్ లు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అయితే ఈ 56 ఇళ్లలో పూర్తి అయిన ఇళ్లకు తక్షణమే అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, నల్గొండ తహసిల్దార్ పరుశురాం జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు .



## మార్కెట్ హమాలి కార్మికుల రాష్ట్ర మహాసభ జయప్రదం చేయండి. ఏఐటీయూసీ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి.



**అక్షర కలం, కొండమల్లేపల్లి.**

ఈనెల 27వ తేదీన నిజామాబాద్ లో జరుగుతున్న మార్కెట్ హమాలి కార్మికుల రాష్ట్ర మహాసభ ను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి పిలుపునిచ్చారు. బుధవారం కొండమల్లేపల్లి మార్కెట్ యార్డ్ లో జరిగిన హమాలి కార్మికుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ హమాలి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి నిరంతరం సమరశీల పోరాటాలు నడుపుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ మార్కెట్లో పనిచేసే దడువాయి చాట స్వీపర్ హమాలి కార్మికులకు ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు కేంద్ర ప్రభుత్వ తీసుకొచ్చి నల్ల చట్టాల వల్ల వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టాల్లో కూరుకపోతుందని పెట్టుబడుదారులు మార్కెట్ను శాసిస్తూ రైతుకు తీరని దుఃఖాన్ని మిగిలుస్తున్నారని ఆరోపించారు దడువాయి కార్మికులు మార్కెట్లో రైతుకు ప్రభుత్వానికి మధ్యన వారధిగా ఉంటూ ఎగుమతి దిగుమతి చేస్తూ చాలీచాలని కూలీతో జీవితం కొనసాగిస్తున్నారని అన్నారు. మార్కెట్ లలో చాలామంది మహిళలు పనిచేస్తున్నారని వారికి రక్షణ చట్టాలు కల్పించాలని ,కోరారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలి కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రైతు పండించిన పంటల కు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి వ్యవసాయ మార్కెట్ల ద్వారానే విక్రయాలు జరిగేలా చూడాలని కోరారు. మార్కెట్లో విక్రయాలు జరగకపోవడం వల్ల కార్మికులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. మార్కెట్ హమాలి కార్మికుల సమస్యల చర్చించి భవిష్యత్ పోరాట కార్యక్రమాన్ని ఈ రాష్ట్ర మహాసభలో నిర్ణయించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీన నిజామాబాద్ లో జరిగే రాష్ట్ర మహాసభలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ నాయకులు %=% బాలు, నాను, చందర్, నరసింహ, బాషా, సైద్దయ్య, బద్రు, శంకర్ వెంకటయ్య, ఇద్దయ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు మరియు తెలంగాణా విమోచన దినోత్సవం



**నాంపల్లి సెప్టెంబర్ 17( (అక్షర కలం ):**

నాంపల్లి మండల కేంద్రం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు దాచేపల్లి అధ్యక్షతన తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. మరియు అంబేద్కర్ చౌరస్తాలో భారతదేశ ప్రధానమంత్రి మాన్యశ్రీ నరేంద్ర మోడీ గారి 75వ పుట్టినరోజు సందర్బంగా బాణాసంచా కాల్చి,కేక్ కటి చేసి స్వీట్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణకు సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో నిజాం మెడలు వంచి హైదరాబాద్ రాజధానిగా స్వాతంత్ర ఫలాలని అందించారు అన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలో విశ్వగురు దిశగా నిరంతరం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది అన్నారు. అంత్యోదయ సిద్ధాంతాన్ని ప్రతి చిట్ట చివరి పౌరునికి సంక్షేమ పథకాలు అందించడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి యువకులు సర్దార్ పటేల్ ని, నరేంద్ర మోడీ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల గిరిబాబు, పానగంటి మహేష్, మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, ప్రధానకార్యదర్శి పొలగోని శ్రీకాంత్, హరిసేటు, లాల్య, ప్రవీణ్, సాంబశివా, నాంపల్లి శంకర్, శివ, నాగరాజు,శంకర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పరిపాలన దశకు పరివర్తన చెందిన రోజు



అక్షర కలం, ఆమనగల్లు : రాచరిక పాలన నుండి తెలంగాణ సమాజం ప్రజాస్వామ్య పరిపాలన దశకు పరివర్తన చెందిన రోజు, అని మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ అన్నారు. సువిశాల భారత దేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజును పురస్కరించుకుని ఆమనగల్ వ్యవసాయ మార్కెట్ ఆవరణలో జాతీయ జెండాను మార్కెట్ చైర్మన్ యాట గీత నరసింహా గారు ఆవిష్కరించారు . తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్స్ వస్పూల శ్రీశైలం,అజీమ్, జంగయ్య గౌడ్, శ్యాంసుందర్ రెడ్డి, సూపర్ వైజర్ రాజ్యలక్ష్మి, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి ఉపాధ్యక్షులు షాబుద్దీన్ , తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా నిలిచిన పీఎస్ఆర్ ట్రస్ట్

**అక్షర కలం /ఖమ్మం ప్రతినిధి:**



ఖమ్మం రూరల్ : ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనలతో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి సేవా కార్యక్రమం చేపట్టింది. ఖమ్మం రూరల్ మండల పరిధిలో సెప్టెంబర్ 1 నుంచి 10 వరకు మరణించిన పలు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ. 10,000 చొప్పున ఆర్థిక సాయం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు దుఃఖంలో మునిగిన కుటుంబాలను పరామర్శిస్తూ.... వారికి అండగా నిలిచారు. ఆపద సమయంలో తోడుగా నిలిచిన ఈ సహాయం పట్ల బాధిత కుటుంబాలు, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొండాపురం, తల్లంపాడు, ఎం.వి. పాలెం, మంగళగూడెం, కామంచికల్, గోళ్ళపాడు, పల్లెగూడెం తదితర గ్రామాలకు ఈ సాయం అందింది.

# మహిళా ఆరోగ్యం...పేదల సంక్షేమానికి పెద్దపీట : మంత్రి పొంగులేటి

**అక్షర కలం/ పాలేరు:**

తిరుమలాయపాలెం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన తిరుమలాయపాలెం గ్రామంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో "స్వస్త్ నారీ %-% సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని ప్రారంభించి, అనంతరం





అదే ఆవరణలో 21 మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. తదనంతరం రూ. 1.50 కోట్ల అంచనా వ్యయంతో తిరుమలాయపాలెం నుండి ములకలపల్లి బ్రిడ్జి వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "ఆడబిడ్డకు అన్ని విధాలా అండదండలుగా నిలుస్తూ తెలంగాణ ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోంది. మహిళల ఆరోగ్య రక్షణకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోంది" అని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల్లో కూడా విద్యా, వైద్య రంగాలకు ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, పూర్వ ప్రభుత్వాలు ఈ రంగాలను విస్మరించడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. పేదలకు వైద్యం ఎక్కడా ఇబ్బంది లేకుండా డాక్టర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. కేంద్రం మహిళల ఆరోగ్య భద్రత కోసం 15 రోజులపాటు మాత్రమే కార్యక్రమాలు చేపడుతుంటే, ఈ ప్రభుత్వం మాత్రం ఎప్పటికప్పుడు మహిళల ఆరోగ్య ప్రయోజనాల కోసం కృషి చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం కొక్కిరేణి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సిరిగద్దె ఉపేందర్ తల్లిదండ్రులు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. చిత్ర పటాలకు పూలు వేసి నివాళులు అర్పించారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన ప్రభుత్వం పనిచేస్తుంది

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ సెప్టెంబర్ 17 అక్షరకలం:**







తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి సందేశం ఇస్తూ..."వెట్టి నుంచి తెలంగాణ మట్టికి, ఈ ప్రాంతానికి" విముక్తి కలిగిన సెప్టెంబర్ 17 ను పురస్కరించుకొని తెలంగాణ ప్రజాప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. భారతదేశానికి స్వాతంత్రం తెచ్చేందుకు ఎంతోమంది కృషి చేసినట్లుగానే ,తెలంగాణ సాధనకు అనేక మంది అమరులయ్యారని, తెలంగాణ ఉద్యమంలో నల్గొండ జిల్లా కీలక పాత్ర పోషించిందని, అంతేకాక నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి సెప్టెంబర్ 17న విముక్తి కల్పించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఘనత అమరులదే. అమరులత్యాగం వెలకట్టలేనిది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిపిన మహోద్యమంలో అమరులైన తెలంగాణ బిడ్డలందరికి ఆయన నివాళులు అర్పించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత కోఠి మహిళా విశ్వ విద్యాలయానికి "చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం" గా నామకరణం చేశామని,అలాగే హ్యాండ్ లూమ్ టెక్నాలజీ సంస్థకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నామన్నారు. ప్రభుత్వ మరియు ప్రభుత్వ రంగ సంస్థలలో కొత్త ఉద్యోగకల్పన కోసం జాబ్ క్యాలెండర్ ను ప్రకటించడం జరిగిందని,రాష్ట్ర మహిళలందరికీ మహాలక్ష్మి పథకం కింద ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించామని,ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచామని,మహాలక్ష్మి పథకం కింద నిరుపేదలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తున్నామని చెప్పారు. పేదవారి ఆత్మగౌరవ ప్రతీకలైన ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించుకుని గృహ ప్రవేశాలు కూడా చేసుకుంటున్నామని,నిరుపేదలకు గృహజ్యోతి పథకం క్రింద నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని,చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో ఏక కాలంలో 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామన్నారు. నల్గొండ జిల్లాలో 2 లక్షల 33 వేల 981 మంది రైతులకు 2044.83 కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగింది. రుణమాఫీలో నల్గొండ జిల్లాకు అత్యధిక లబ్ధిజరగడం సంతోషమన్నారు. ప్రజా గాయకుడు గద్దర్ గారి పేరిట సినీ అవార్డులు ఏర్పాటు చేసి అవార్డులు ఇచ్చామని,అందెశ్రీ రాసిన "జయ జయ హే తెలంగాణ" ను రాష్ట్ర గీతంగా ప్రకటించుకున్నామని, తెలంగాణ తల్లి రూపానికి రాజ ముద్ర వేసుకున్నామన్నారు.

## కిశోర బాలికలకు, మహిళలకు పోషకాహారం పై అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట సెప్టెంబర్ 17 (అక్షర కలం ):**

మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం పోస్టర్ ని కలెక్టర్ ఛాంబర్ లో బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 సెప్టెంబర్ 2025 నుండి 16 అక్టోబర్ 2025 వరకు పోషణ మాసం కార్యక్రమాలను అంగన్వాడి స్థాయి నుండి ప్రాజెక్టు స్థాయి వరకు ప్రణాళిక ప్రకారం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి ని ఆదేశించారు. నెలరోజుల వ్యవధిలో ఒక్కోరోజు ఒక్కో కార్య క్రమం నిర్వహించాలని పిల్లలు పోషకాహారం తీసుకునేలా ప్రేరేపించడం, వారి పెరు గుదల పర్యవేక్షణ, పోషణలోపం నివారణ, మహిళల ఆరోగ్యం, బాలలకు పోషణతో పాటుచదువు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. పిల్లల ఎత్తు, బరువులను కొలవడం, తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం, పిల్లలకు, గర్భిణులకు టీకాలు వేయిం చడం, వివరాలను పోషణ ట్రాకర్లో నమోదు చేయడం, కిశోర బాలికలకు అవగాహన కార్యక్ర మాలు వంటివి నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి పాటు డి ఏం హెచ్ ఓ డాక్టర్ చంద్రశేఖర్, డి ఈ ఓ అశోక్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ ల పక్షాన ఉంటాం

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

### జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని టీజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి కి వినతి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: మా ప్రభుత్వం ఎల్లప్పుడూ జర్నలిస్ట్ ల పక్షానే ఉంటుందని, ఎవరి పైన తప్పుడు కేసులు పెట్టబోదని జర్నలిస్టులు కూడా తమ విధులను బాధ్యతతో వ్యవహరించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం ఖమ్మంలోని ఉపముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టీ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ సాంబశివరావు, మరో ఇద్దరు రిపోర్టర్లపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరుతూ వినతి పత్రం అందచేశారు. మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేస్తోందని పేర్కొన్నారు. జర్నలిస్టులపై నమోదు చేయబడిన కేసులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి న్యాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఎలక్ట్రాన్ మీడియా జిల్లా అధ్యక్షులు మామిడాల భూపాల్ రావు, ఐజేయు జిల్లా మాజీ అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టీజీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కలవకొలను హరీష్ రాజు, మందుల ఉపేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, పొన్నెబోయిన పానకాలరావు, కిరణ్, నరేష్, బండారు శేఖర్, వెంకటేశ్వర్ రెడ్డి, జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, పాషా, జోషేప్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం





**నల్లగొండ, సెప్టెంబర్, 17 (అక్షర కలం ):**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ గారు జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ... పోలీసు అధికారులకు, సిబ్బందికి మరియు జిల్లా ప్రజలందరికి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ,హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలో ఉండేదనీ,ఆనాటి కేంద్ర హోమ్ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి నేతృత్వంలో చేపట్టిన ఆపరేషన్ పోలో విజయవంతమై, అప్పటి నిజాంరాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ 1948 సెప్టెంబర్ హైదరాబాద్ సంస్థానం..! భారత యూనియన్ లో అంతర్భాగం అని ప్రకటించడం జరిగింది. కావున ఈ రోజును మనం "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం" గా జరుపుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్,యస్బి డీఎస్పీ మల్లారెడ్డి, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు,సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ,ఏ.ఓ శ్రీనివాస్ సీఐలు, ఆర్.ఐలు,ఎస్.ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన మెదక్ ఎస్పీ శ్రీనివాసరావు...



**మెదక్, సెప్టెంబర్ 17 ( అక్షర కలం):-**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి కృషి, పట్టుదలతో 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ సువిశాల భారతదేశంలో విలీనం అయ్యి ప్రజాస్వామ్య దశలోకి ప్రవేశించిందని వివరించారు. రాచరిక పరిపాలన నుండి ప్రజల పాలన వైపు వచ్చిన ఈ పరివర్తన ప్రజాస్వామ్య శక్తికి ప్రతీక అని పేర్కొన్నారు. అదేవిధంగా, ఎస్పీ పోలీసు సిబ్బందిని ఉద్దేశించి %-% ప్రజల రక్షణే తమ ధ్యేయమని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. అధికారులు, సిబ్బంది మరింత సమన్వయంతో, నిజాయితీతో విధులు నిర్వహించి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ , మెదక్ డీఎస్పీ శ్రీ ప్రసన్న కుమార్ , సైబర్ క్రైమ్ డీఎస్పీ సుభాష్ చంద్రబోస్ , ఏఆర్ డీఎస్పీ రంగానాయక్ , డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ మధుసూదన్ గౌడ్ , మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి , ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి , సీసీఎస్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి , ఆర్ఐలు రామకృష్ణ , శైలేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన... - మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి...

**మెదక్, సెప్టెంబర్ 17(అక్షర కలం):-**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి,పాల్గొన్న మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అడిషనల్, కలెక్టర్ నగేష్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు , గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి,అడిషనల్ ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్డీవో



రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు.అనంతరం "విశ్వకర్మ జయంతి సందర్భంగా ఐడిఓసీలో మంత్రి విశ్వకర్మ దేవుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.




# అమరుల త్యాగాల ఫలితమే స్వరాష్ట్ర ఆకాంక్ష నెరవేరింది

### వాణిజ్యం మరియు శాసన సభ వ్యవహారాల శాఖ మాత్యులు దుదిళ్ళ శ్రీధర్ బాబు

**సూర్యాపేట,సెప్టెంబర్ 17 (అక్షర కలం):**



బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో రాష్ట్ర ఐ టి, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్, పరిశ్రమలు వాణిజ్యం



మరియు శాసన సభ వ్యవహారాల శాఖ మాత్యులు దుదిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ముందుగా మంత్రి జాతీయ పతాకావిష్కరణగావించి, పోలీస్ లచే గౌరవ వందనం స్వీక రించి జాతీయ గీతాలాపన, రాష్ట్రీయ గీతాలా పన చేశారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూతెల ంగాణ ప్రజాపాలన దినోత్సవము జరుపుకుంటున్న శుభ సందర్భంగా రాచరిక వ్యవస్థ నుండి ప్రజాస్వామ్య వ్యవస్థ ఆవిర్భావం కోసం.. అమరులైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులకు, స్వాతంత్ర్య సమరయోధులకు మరియు తెలంగాణ అమరవీరులకు జోహార్లు ఘటిస్తూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజు, తెలంగాణ ప్రాంతం భారత్ యూనియన్లో విలీనమై నేటికి 77 సంవత్సరాలు పూర్తి చేసుకొని 78వ సంవత్సరంలోకి అడుగిడుతున్న శు భసందర్భంగా ఈ రోజు ఇక్కడ హాజరైన ప్రజా ప్రతినిధులు, జిల్లా న్యాయమూర్తులు, అధికారులు, అనధికారులు, పాత్రికేయులు, ఉద్యమకారులకు, కళాకారులకు, కార్మిక, కర్షక, విద్యార్థినీ, విద్యార్థులకు, జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు."ఈ దేశం మన అందరిది అనే భావన ప్రతీ ఒక్కరిలో ఉండాలని" కలలు కన్న మహాత్మాగాంధీ ఆశయం, సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్, జవహర్ లాల్ నెహ్రూల నాయకత్వం, ప్రజల సుదీర్ఘ పోరాటంతో స్వతంత్ర భారతదేశం ఏర్పాటయిందనిదేశమంతా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య సంబరాల్లో మునిగిపోతే బ్రిటన్ పార్లమెంటు ఆమోదించిన ఇండిపెండెన్స్ యాక్టు కారణంగా హైదరాబాద్ సంస్థాన ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్యానికై ఇంకా పోరాడాల్సి వచ్చిందనిఇండియా ఇండిపెండెన్స్ యాక్టు ప్రకారం హైదరాబాద్ సంస్థానం స్వతంత్రంగా ఉంటుందని నిజాం రాజు ప్రకటించారని నిజాం నిరంకుశ పాలనలో భూస్వామ్య, జాగీర్దారీ విధానం, వెట్టిచాకిరి, బలవంతపు పన్నుల వసూళ్ళు, రజాకార్ల దాష్టీకం, ఆగడాలతో తెలంగాణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారనిదీంతో నిప్పు రవ్వ అడవిని అంటుకున్నట్టు చిన్న చిన్నగా మొదలైన నిజాం వ్యతిరేక పోరాటం తెలంగాణ మొత్తం వ్యాపించిందని రైతులు, మహిళలు, సకల జనులంతా ఏకమై ఆయుధాలు ధరించి, హైదరాబాదు సంస్థానాన్ని భారత యూనియన్లో విలీనం చేయాలని సాయుధ పోరాటం ఉధృతం చేశారని అన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధులు అందరికీ నా జోహార్లు ..

### నేడు తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గారి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ముఖ్య అతిథి , తెలంగాణ శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు ఆవిష్కరించారు.

**యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 17 (అక్షర కలం ):**

నేడు తెలంగాణ ప్రజాపాలనా దినోత్సవము జరుపుకుంటున్నశుభ సందర్భంగా రాచరిక వ్యవస్థ నుండి ప్రజా పాలనా వ్యవస్థ ఆవిర్భావానికి నాంది పలికిన అమరుల్కైన తెలంగాణ సాయుధ, రైతాంగ పోరాట యోధులకు మరియు స్వాతంత్ర్య సమరయోధులు అందరికీ నా జోహార్లు ...సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజు, హైదరాబాద్ సంస్థానం భారత్ యూనియన్‌లో చేరి నేటికి 77 సంవత్సరాలు పూర్తి చేసుకొని 78వ సంవత్సరంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా హాజరైన ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులు, పాత్రికేయులు, ఉద్యమకారులకు, కార్మిక, కర్షక, విద్యార్థినీ, విద్యార్థులకు, జిల్లా ప్రజలందరికీ శు భాకాంక్షలు. నేడు ఈ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం మన సొంతం కావడానికి ఎంతో మంది ఈ గడ్డ మీద అసమాన త్యాగాలు చేశారు. ఆనాటి త్యాగాల ఫలితమే నేటి తెలంగాణా అభివృద్ధికి నాంది పలికింది. దేశమంతా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య సంబరాల్లో కేరింతలు వేస్తుంటే హైదరాబాద్ సంస్థాన ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యానికై పోరాడుతూనే ఉన్నారు. బ్రిటన్ పార్లమెంటు ఆమోదించిన ఇండియా ఇండిపెండెన్స్ యాక్టు, సంస్థానాల విలీన విషయంలో స్వతంత్రంగా ఉండటం లేదా భారత దేశంలో లేదా పాకిస్తాన్ లో విలీనం కావడానికి అవకాశం ఇచ్చింది. దేశ వ్యాప్తంగా 565 సంస్థానాలు ఉండగా మెజారిటీ సంస్థానాలు భారత దేశంలో విలీనం అయ్యాయి. కానీ జునాఘడ్, కాశ్మీర్, హైదరాబాద్ సంస్థానాలు విలీనం కాలేదు. హైదరాబాదు సంస్థానం 16 జిల్లాలతో తెలుగు, మరాఠీ, కన్నడ భాషల మిశ్రమ సంస్కృతులతో కూడిన సంస్థానంగా ఉన్నది.



## వెట్టి నుంచి తెలంగాణ మట్టికి విముక్తి తెచ్చినసెప్టెంబర్ 17 ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా..

**నల్లగొండ సెప్టెంబర్ 17 (అక్షర కలం ):**

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారుఉద్యమకారులు, కళాకారులు,కార్మికులు, కర్షకులు, విద్యార్థినీ విద్యార్థులు,నల్లగొండ జిల్లా ప్రజానీకం,యావత్ తెలంగాణ సమాజానికి..,భారత్ యూనియన్‌లో విలీనమై77 వసంతాలు పూర్తిచేసుకొని, 78వ సంవత్సరంలోకి అడుగిడుతున్నఈ శుభసందర్భంగాహృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.నిజాం నిరంకుశత్వంపైనిప్పురవ్వలై



ఎగసినత్యాగధనుల పోరాట ఫలితం..నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలని ఆకాంక్షిస్తూ,అమరులైన రైతాంగ యోధులకు, స్వాతంత్ర్య సమరయోధులకు,తెలంగాణ అమరవీరులకుమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారుశిరస్సు వంచి జోహార్లు అర్పించారు.



## విద్య,వైద్యానికి అధిక ప్రాధాన్యత

### పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు

**సూర్యాపేట సెప్టెంబర్ 17 (అక్షర కలం ):**

బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవం వేడుకల అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని, ప్రపంచంలోనే పోటీపడేలా ప్రణాళిక బద్ధంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నామని, రైతు, యువత,కార్మికులు, సామాన్య ప్రజలు అందరిని దృష్టిలో పెట్టుకొని గడిచిన 20 నెలలు సంక్షేమ పాలన అందించామని, అదేవిధంగా యువతకు ప్రభుత్వ ఉద్యోగ కల్పన చేయటం జరిగిందని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటంలో, రాష్ట్ర సాధనలో అమరులైన వారికి ఈ సందర్భంగా ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని మెరిట్ ప్రకారమే గ్రూప్ 1 జాబితా తయారు చేయడం జరిగిందని,కానీ కొంతమంది ప్రతిభావంతుల మేధస్సును కించపరుస్తూ మానసికంగా దెబ్బతీయటానికి ప్రయత్నిస్తున్నారని, న్యాయ వ్యవస్థ పై తమకు నమ్మకం ఉందని, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎక్కడ తప్పు జరగలేదని స్పష్టం చేసారని అన్నారు. రాష్ట్రంలో రైతులకు ఎంత యూరియా అవసరమో అంత యూరియా వ్యవసాయ శాఖ ద్వారా సరఫరా చేస్తామని, రైతులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని,మంగలవారమే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రిని కలిసి యూరియాను ఎక్కువ మొత్తంలో సరఫరా చేయాలని కోరారని ,అదేవిధంగా ఫీజ్ రియిబర్స్ మెంట్ కై ప్రభుత్వం 600 కోట్లు మంజూరు చేసిందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955